RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:131 THURSDAY ,OCTOBER 22 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :131 గురువారం, అక్టోబర్ 22, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

పోలీసు అమరుల పరిహారం భారీగా పెంపు

పోలీస్ ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్
నేరాల కట్టడిపై ఉక్కుపాదం





తెలంగాణ పత్రిక ప్రతినిధి :

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ తోనే తెలంగాణ అభివృద్ధి వేగవంత మవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బుధవారం హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన 'పోలీసు అమ రవీరుల సంస్మరణ దినోత్సవం' పరేడ్ లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌తో కలిసి అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీసుల సేవలను స్మరిస్తూ రూపొందించిన 'అమరులు వారు' పుస్తకాన్ని ఆయన మిగతా2లో

దసరాకు మద్యం విక్రయాల జోరు



నాలుగు రోజుల్లోనే
రూ755 కోట్ల వ్యాపారం
683 లక్షల కేసుల హార్డ్ లిక్కర్ 1044 లక్షల కేసుల బీర్ విక్రయాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

రాష్ట్రంలో దసరా పండుగ సందర్భంగా మద్యం విక్రయాలు భారీగా నమోదయ్యాయి పండుగకు ముందు కేవలం నాలుగు పనిదినాల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 75514 కోట్ల రూపాయల విలువైన మద్యం విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి పండుగ నేపథ్యంలో మద్యం దుకాణాలు మిగతా2లో

మైసూరు దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : కర్ణాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే చారిత్రక మైసూరు దసరా ఉత్సవాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలను వీక్షించేందుకు ముఖ్యమంత్రి మైసూరుకు చేరుకున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయన.. ముందుగా మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి అమ్మవారి మిగతా2లో

డ్రగ్స్ రహిత భారత్ దిశగా అడుగులు..

2029 డిసెంబర్ 31 నాటికి పూర్తి విముక్తి: అమిత్ షా కీలక వ్యాఖ్యలు..

జాతీయ భద్రతకే డ్రగ్స్ అతిపెద్ద ముప్పు
నక్సలిజం అంతం - అమరుల త్యాగాలకు ప్రణామం



తెలంగాణ పత్రిక ప్రతినిధి:దేశాన్ని మాదకద్రవ్యాల మహమ్మారి నుండి కాపాడుకోవడమే అత్యంత ప్రాధాన్య అంశమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. 2029 డిసెంబర్ 31 నాటికి భారతదేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన వెల్లడించారు. దిల్లీలో బుధవారం ఘనంగా 2లో

ఇండియా కూటమి
తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం

రిఇండియా కూటమి తప్పుడు ప్రచారం చేస్తోందన్న బీజేపీ ఎంపీ లక్ష్మణ్

న్యాయవ్యవస్థ, రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తున్నారని ఆరోపణ

అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు

అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు సభలు, సమావేశాలు

రాహుల్ గాంధీ అధికార దాహంతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శ



తెలంగాణ పత్రిక :కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరోపించారు. 2లో


కాంగ్రెస్ నాయకులకు తీపి కబురు

కార్పొరేషన్ల భర్తీపై సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ కీలక భేటీ.. ఆశావహుల్లో ఉత్సాహం..!



- 80 కార్పొరేషన్ చైర్మన్ పోస్టుల భర్తీకి కసరత్తు
- ఎమ్మెల్సీ ఎన్నికలు - సామాజిక సమీకరణలు
- దీపావళి నాటికి పదవుల పండగ

తెలంగాణ పత్రిక :రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా వేచిచూస్తున్న నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. నామినేటెడ్ పదవులు, పీసీసీ కార్యవర్గ కూర్పుతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభుత్వం, కాంగ్రెస్ అధిష్టానం వేగంగా అడుగులు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మిగతా2లో



హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు

- దసరా సెలవులు ముగియడంతో పంతంగి టోల్‌ప్లాజా వద్ద భారీ రద్దీ
- హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో వాహనాలతో కిక్కిరిసిన టోల్‌గేట్
- స్కూళ్లు, కాలేజీలు తిరిగి ప్రారంభం కావడంతో ఒక్కసారిగా పెరిగిన రద్దీ
- 12 టోల్ బూతులు తెరిచి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న అధికారులు
- చిట్యాల, చౌటుప్పల్ వద్ద నిర్మాణ పనులు కూడా ట్రాఫిక్‌కు కారణంగా గుర్తింపు

తెలంగాణ పత్రిక :దసరా పండుగ సెలవులు ముగియడంతో నగరవాసులు తిరుగు ప్రయాణం పట్టారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (NH-65) వాహనాలతో కిక్కిరిసిపోయింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద బుధవారం 2లో

తెలంగాణకు బీసీ సీఎం.. కానీ ఇప్పుడే కాదు



బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్

రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య

తెలంగాణ పత్రిక : తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ మిగతా2లో

దసరా పండుగ వేళ బంధించిన 4 పాలపిట్టలకు విముక్తి

- హైదరాబాద్‌లో మూడు చోట్ల పోలీసుల దాడులు
- నిందితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన సీపీ సజ్జనార్
- జీవకారుణ్యమే నిజమైన భక్తి అని ప్రజలకు పిలుపు
- వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి



తెలంగాణ పత్రిక : దసరా పండుగ సందర్భంగా కొందరు స్వార్థపరులు బోనుల్లో బంధించిన తెలంగాణ రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'లకు హైదరాబాద్ నగర పోలీసులు విముక్తి కల్పించారు. పౌరుల నుంచి అందిన పక్కా సమాచారంతో మూడు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి, మొత్తం నాలుగు పాలపిట్టలను కాపాడినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. దసరా పండుగ నాడు పాలపిట్టను చూడటం శుభసూచకంగా భావించే మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

పోలీసు అమరుల పరిహారం భారీగా పెంపు

పోలీస్ ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్:

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... పోలీస్ శాఖను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. శాఖలో మొత్తం 7,437 పోస్టుల భర్తీకి అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఇందులో ఇప్పటికే 4,773 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశామని, మిగిలిన పోస్టులను విడతల వారీగా భర్తీ చేస్తామని వెల్లడించారు. 2028 నాటికి పోలీస్ శాఖలో ఉన్న అన్ని ఖాళీలను పూర్తిగా భర్తీ చేయడమే తమ లక్ష్యమని సీఎం ప్రకటించారు. ఇటీవల 112 మంది డీఎస్పీలను నియమించామని, ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్‌జెండర్లను నియమించి వారి ఆత్మగౌరవాన్ని కాపాడామని గుర్తుచేశారు.

అమరవీరుల పరిహారం భారీగా పెంపు:

విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసు కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను భారీగా పెంచుతూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ స్థాయి వారికి కోటి రూపాయలు, ఎస్ఐ, ఇన్స్పెక్టర్లకు కోటి పాతిక లక్షల రూపాయల పరిహారం అందించనున్నట్లు చెప్పారు. అలాగే డీఎస్పీ, అదనపు ఎస్పీలకు కోటినర రూపాయలు, ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయల పరిహారం అందిస్తామన్నారు. ఇది కేవలం సహాయం మాత్రమే కాదని, అమరుల త్యాగానికి ప్రభుత్వం ఇచ్చే గౌరవమని పేర్కొన్నారు. హోంగార్డుల ఎక్స్‌గ్రేషియాను ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంచాలని డీజీపీని ఆదేశించారు. సిబ్బంది పిల్లల చదువుల కోసం 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్' ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

నేరాల కట్టడిపై ఉక్కుపాదం:

రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిరోధానికి కృషి చేస్తున్న 'ఈగల్ ఫోర్స్' పనితీరును సీఎం ప్రశంసించారు. కల్తీ ఆహారాన్ని అరికట్టేందుకు 'టీజీ సేఫ్' వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని, బాధితులకు న్యాయం చేయడంలో పోలీసులు సున్నితంగా, వేగంగా వ్యవహరించాలని సూచించారు...

దసరాకు మద్యం విక్రయాల జోరు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో దసరా పండుగ సందర్భంగా మద్యం విక్రయాలు భారీగా నమోదయ్యాయి పండుగకు ముందు కేవలం నాలుగు పనిదినాల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 75514 కోట్ల రూపాయల విలువైన మద్యం విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి పండుగ నేపథ్యంలో మద్యం దుకాణాలు బార్ల వద్ద కొనుగోళ్లు పెరగడంతో విక్రయాలు రికార్డు స్థాయికి చేరాయి

ఒక్కరోజే రూ303 కోట్లకు పైగా విక్రయాలు

అక్టోబర్ 14న 10217 కోట్ల రూపాయల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి అక్టోబర్ 16న 12632 కోట్లు అక్టోబర్ 17న 22325 కోట్ల రూపాయల విలువైన మద్యం అమ్ముడైంది అక్టోబర్ 19న ఒక్కరోజే 30340 కోట్ల విక్రయాలు నమోదయ్యాయి ఈ నాలుగు పనిదినాల్లో కలిపి 75514 కోట్ల వ్యాపారం జరిగినట్లు నివేదికలు పేర్కొన్నాయి

బీర్ విక్రయాల్లోనూ భారీ పెరుగుదల

ఈ నాలుగు రోజుల్లో 683 లక్షల కేసుల హార్డ్ లిక్కర్ విక్రయించగా 1044 లక్షల కేసుల బీర్ అమ్ముడైంది బీర్ల విక్రయాలు హార్డ్ లిక్కర్ కంటే ఎక్కువగా నమోదవడం గమనార్హం దసరా పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు స్నేహితులు ఒకచోట చేరడం పండుగ విందులు నిర్వహించడం వంటి కారణాలతో మద్యం కొనుగోళ్లకు డిమాండ్ పెరిగినట్లు వార్తా కథనాలు విశ్లేషించాయి

గత ఏడాదితో పోలిస్తే అదనపు విక్రయాలు

గత ఏడాది దసరా సందర్భంగా ఇదే కాలంలో సుమారు 698 కోట్ల రూపాయల విలువైన మద్యం విక్రయాలు నమోదయ్యాయి ఈ ఏడాది 755 కోట్లకు పైగా విక్రయాలు జరగడంతో గత ఏడాదితో పోలిస్తే సుమారు 57 కోట్ల అదనపు వ్యాపారం నమోదైంది

ప్రభుత్వ ఖజానాకు ఎక్సైజ్ ఆదాయం

రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్సైజ్ శాఖ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటిగా ఉంది పండుగలు ప్రత్యేక సందర్భాల్లో మద్యం విక్రయాలు పెరగడం ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలోనూ మార్పులు చోటుచేసుకుంటాయి అయితే మద్యం విక్రయాల పెరుగుదలతో పాటు ప్రజారోగ్యం కుటుంబాల ఆర్థిక పరిస్థితులు మద్యపానం వల్ల కలిగే సామాజిక సమస్యలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది

దసరా పండుగ వేళ కేవలం నాలుగు పనిదినాల్లోనే 755 కోట్లకు పైగా మద్యం విక్రయాలు జరగడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది

డ్రగ్స్ రహిత భారత్ దిశగా అడుగులు..

దేశాన్ని మాదకద్రవ్యాల మహమ్మారి నుండి కాపాడుకోవడమే అత్యంత ప్రాధాన్య అంశమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. 2029 డిసెంబర్ 31 నాటికి భారతదేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన వెల్లడించారు. దిల్లీలో బుధవారం ఘనంగా నిర్వహించిన 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే మూడేళ్ల పాటు కేంద్ర, రాష్ట్ర భద్రతా దళాలన్నీ సమ్మేళితంగా పోరాడి ఈ ముప్పును మట్టుబెట్టాలని పిలుపునిచ్చారు.

మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా, దేశ ఆర్థిక రంగాన్ని కుదేలు చేస్తోందని హోంమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దేశద్రోహ శక్తులకు, తీవ్రవాద సంస్థలకు సైతం ఈ డ్రగ్స్ వ్యాపారం ద్వారానే నిధులు చేరుతున్నాయని ఆయన గుర్తుచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ విషయంలో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. 2026 మిగిలిన కాలంతో పాటు రాబోయే 2027, 2028, 2029 సంవత్సరాల్లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఉమ్మడి కార్యాచరణ అమలు చేస్తాం. 2029 డిసెంబర్ 31 కల్లా ఈ పీడ కల నుంచి దేశానికి శాశ్వత ఉపశమనం కలిగిస్తాం. ఇది మరే ఇతర సవాళ్ల కంటే కూడా చాలా కీలకమైనది" అని పేర్కొన్నారు.

జాతీయ భద్రతకే డ్రగ్స్ అతిపెద్ద ముప్పు:

డ్రగ్స్ నియంత్రణ అనేది కేవలం కొందరు వ్యక్తుల సమస్య కాదని, అది నేరుగా జాతీయ భద్రతతో ముడిపడి ఉందని అమిత్ షా తెలిపారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 'డ్రగ్స్‌పై పోరాటం' అనే నినాదంతో చేపట్టిన ప్రత్యేక మోటార్‌సైకిల్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. 9 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 90 మంది పోలీస్ రైడర్లు ఇందులో భాగస్వాములయ్యారు. ఈ ర్యాలీ అక్టోబర్ 31న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో జరిగే 'ఏక్తా పరేడ్'లో ముగుస్తుంది.

నక్సలిజం అంతం - అమరుల త్యాగాలకు ప్రణామం:

దశాబ్దాలుగా దేశాన్ని పీడిస్తున్న నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి విజయవంతంగా కట్టడి చేశామని అమిత్ షా వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్ల కృషిని కొనియాడారు. 1981 నుంచి 2026 మార్చి మధ్యకాలంలో నక్సల్స్ హింసలో 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, 13,700 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులర్పించిన హోంమంత్రి, వారి కుటుంబాలకు దేశం ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు...

కాంగ్రెస్ నాయకులకు తీపి కబురు: కార్పొరేషన్ల భర్తీపై సీఎం రేవంత్

రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా వేచిచూస్తున్న నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. నామినేటెడ్ పదవులు, పీసీసీ కార్యవర్గ కూర్పుతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభుత్వం, కాంగ్రెస్ అధిష్టానం వేగంగా అడుగులు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు మహేశ్?కుమార్ గౌడ్ మంగళవారం ప్రత్యేకంగా సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. వీలైనంత త్వరగా పదవులను భర్తీ చేయాలని ఇరు నేతలు సూత్రప్రాయంగా నిర్ణయించారు.

80 కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టుల భర్తీకి కసరత్తు:

రాష్ట్రంలో కీలకమైన ఆర్టీసీ, పౌరసరఫరాలు, మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవులతో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ వంటి పదవుల భర్తీపై పార్టీ తీవ్రంగా దృష్టి సారించింది. గతంలో భర్తీ చేసిన 37 కార్పొరేషన్ల కాలపరిమితి ముగియడంతో, అందులో కేవలం ఆరేడు మందికి మాత్రమే తిరిగి అవకాశం కల్పించి, మిగిలిన చోట్ల కొత్త ముఖాలకు చోటు ఇవ్వాలని యోచిస్తున్నారు. కొత్తవి, పాతవి కలిపి దాదాపు 80 కార్పొరేషన్ ఛైర్మన్ పదవులతో సుమారు 50 మందితో కూడిన ప్రాథమిక జాబితా ఇప్పటికే సిద్ధమైనట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. పెద్ద పదవుల విషయంలో అధిష్టానంతో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు - సామాజిక సమీకరణలు:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు, ఓటర్ల నమోదుపై సీఎంకు పీసీసీ చీఫ్ వివరించారు. ఈ ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో బిసి నేతల్లో ఉన్న కొంత అసంతృప్తిని కూడా సీఎం దృష్టికి తెచ్చారు. అయితే, పార్టీపరంగా అన్ని కోణాల్లో ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని, ఎవరూ అపోహలు పడాల్సిన అవసరం లేదని సీఎం స్పష్టం చేశారు.

అలాగే, గవర్నర్ కోటాలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల భర్తీపైనా చర్చ జరిగింది. ఇప్పటివరకు ప్రాతినిధ్యం దక్కని వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. ఇందులో ఒక స్థానాన్ని పద్మశాలి సామాజిక వర్గానికి కేటాయిస్తున్నట్లు సీఎం ఇప్పటికే ప్రకటించగా, మరో స్థానాన్ని బిసి వర్గానికి, మిగిలిన ఒక్క స్థానాన్ని మహిళ లేదా బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఇచ్చే ఆలోచనలో ఉన్నారు.

దీపావళి నాటికి పదవుల పండగ:

పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకాన్ని కూడా ఎలాంటి వివాదాలు లేని నాయకులతో వెంటనే పూర్తి చేయాలని సీఎం సూచించారు. దీపావళి పండుగ నాటికి నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేసి, పార్టీ కోసం కష్టపడిన నాయకులకు బహుమతి అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం...?

ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం: బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్

కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరోపించారు. న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా వారి చర్యలు ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాల కంటే అధికారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. నిరసనల ముసుగులో చట్టాలను ఉల్లంఘించడం, నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, అశాంతి సృష్టించేందుకు విదేశీ నిధులు కూడా వస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఎలాంటి ఆధారాలు లేకుండా లక్షలాది మంది ఓటర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు లక్ష్మణ్ ప్రకటించారు. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు, మేధావులు-విద్యావంతులతో చర్చాగోష్ఠులు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. దేశ భద్రత, అర్హులైన ఓటర్ల హక్కుల విషయంలో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలో ఎన్నికల ప్రక్రియ, ప్రతిపక్షాల నిరసనలపై రాజకీయ వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లక్ష్మణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, ఎన్నికల సమగ్రత గురించిన ఆందోళనలను తెలియజేయడానికే తమ చర్యలని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.

మైసూరు దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

ఇంటర్నెట్ డెస్క్: కర్ణాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా ఓ చారిత్రక మైసూరు దసరా ఉత్సవాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలను వీక్షించేందుకు ముఖ్యమంత్రి మైసూరుకు చేరుకున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయన.. ముందుగా మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని.. ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మైసూరు రాజభవనం ఎదుట అత్యంత వైభవంగా నిర్వహించిన దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు.మైసూరు దసరా ఉత్సవాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఉత్సవాల్లో అత్యంత ప్రధాన ఘట్టమైన జంబూ సవారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తిగా వీక్షించారు. అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని దర్శించుకున్నారు. సంప్రదాయ వాయిద్యాల నడుమ, కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో సాగిన ఈ ఊరేగింపు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. రంగురంగుల వస్త్రధారణలు, సంప్రదాయ నృత్యాలు, కళాకారుల ప్రదర్శనలు, అలంకరించిన ఏనుగులు ఈ వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి. కర్ణాటకలో రాష్ట్ర పండుగగా జరుపుకునే నాడ హబ్బ ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. ఈ వేడుకల్లో కేరళకు చెందిన ప్రముఖులతో పాటు దేశ, విదేశాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని ఉత్సవాలను వీక్షించారు. వివిధ రాష్ట్రాల నాయకులు, ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు జాతీయ స్థాయిలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

దసరా పండుగ వేళ బంధించిన 4 పాలపిట్టలకు విముక్తి

దసరా పండుగ సందర్భంగా కొందరు స్వార్థపరులు బోనుల్లో బంధించిన తెలంగాణ రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'లకు హైదరాబాద్ నగర పోలీసులు విముక్తి కల్పించారు. పౌరుల నుంచి అందిన పక్కా సమాచారంతో మూడు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి, మొత్తం నాలుగు పాలపిట్టలను కాపాడినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి ఆయా ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. తీవ్ర యాతనకు గురవుతున్న నాలుగు పాలపిట్టలను స్వాధీనం చేసుకుని, వాటిని కేబీఆర్ పార్క్ అటవీ శాఖ అధికారులకు సురక్షితంగా అప్పగించారు. ఈ ఘటనలకు పాల్పడిన నిందితులపై అటవీ శాఖ అధికారుల సమన్వయంతో కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సజ్జనార్ తెలిపారు. "స్వేచ్ఛగా ఎగరాల్సిన పక్షిని పండుగ పేరుతో బంధించి, తిండి, నీరు లేకుండా హింసించడం ఎవరికీ మంచిది కాదు. బోనులోని పక్షి ఆర్తనాదాలతో శుభం ఎలా కనిపిస్తుంది? జీవుల పట్ల కరుణ చూపడమే నిజమైన భక్తి కానీ, ప్రకృతిని బంధించడం కాదు" అని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి అమానవీయ చర్యలను ఎవరూ ప్రోత్సహించవద్దని, వన్యప్రాణులకు హాని తలపెట్టే ఘటనలు ఎక్కడ జరిగినా వెంటనే 18004255364, 9803338666 లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణకు బీసీ సీఎం.. కానీ ఇప్పుడే కాదు

తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. వచ్చే టర్మ్‌లో మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తమకు ఎలాంటి తొందర లేదని, భవిష్యత్తులో బీసీ నేతకు అవకాశం వస్తుందని పేర్కొన్నారు. బీసీ సీఎం నినాదం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని మహేశ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కొండా సురేఖ విషయంలో ఆమె కుమార్తె సుస్మిత తొందరపడి వ్యవహరించారని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందని, రాష్ట్రంలో బీజేపీకి భవిష్యత్తు లేదని అన్నారు.

హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు

దసరా పండుగ సెలవులు ముగియడంతో నగరవాసులు తిరుగు ప్రయాణం పట్టారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (చీఎ-65) వాహనాలతో కిక్కిరిసిపోయింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద బుధవారం మధ్యాహ్నం నుంచి వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. పండుగ కోసం సొంతూళ్లకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల ప్రజలు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరడంతో టోల్‌గేట్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ముఖ్యంగా హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో వాహనాలు బారులు తీరాయి. కొన్ని సమయాల్లో అర కిలోమీటరు వరకు వాహనాలు నిలిచిపోయాయి. రద్దీని తగ్గించేందుకు అధికారులు హైదరాబాద్ వైపు ఉన్న 18 టోల్ బూత్‌లకు గాను 12 తెరిచి వాహనాలను పంపించారు. ఫాస్టాగ్ విధానం అమలులో ఉన్నప్పటికీ, వాహనాల తాకిడి అధికంగా ఉండటంతో ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. దీనికి తోడు, చిట్యాల, చౌటుప్పల్ వద్ద జరుగుతున్న అండర్‌పాస్, వంతెన నిర్మాణ పనులు కూడా వాహనాల రాకపోకల వేగానికి అడ్డంకిగా మారాయి.అక్టోబర్ 22 నుంచి పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం కానుండటంతో కుటుంబసభ్యులు, ఉద్యోగులు ఒకేసారి తిరుగు ప్రయాణం కావడం రద్దీకి ప్రధాన కారణంగా తెలుస్తోంది.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దసరా పండుగ

శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యువ నాయకులు పవన్ వాల్మీకి

కల్వకుర్తి అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పవన్ వాల్మీకి హృదయపూర్వక దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ వాల్మీకి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన దసరా పండుగ, రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోతెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో



అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో రైతాంగ సంక్షేమం, కోసం మరిన్ని విప్లవాత్మక మార్పులు వస్తాయన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఆ దుర్గాభవాని ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నిరంతరం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, వారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి అన్నారు రాష్ట్రం లోని రైతు సోదరులకు, ప్రజలందరికీ కూడా ఆయన ఈ సందర్భంగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు

అమర వీరులకు ఘన నివాళి

-నివాళులు అర్పించి గత స్మృతులు గుర్తుచేసిన ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్

పాపన్నపేట, అక్టోబర్ 21:(తెలంగాణ పత్రిక)

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ పాపన్నపేట పోలీస్‌స్టేషన్‌లో అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అసువులు బాసిన ప్రసాద్, రఘునందన్, నర్సింలు, అంబెద్ హుస్సేన్, రాంచందర్‌ల చిత్రపటాలకు అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగం





గా విధి నిర్వహణకే తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగాలు పోలీసు శాఖకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అమర వీరుల త్యాగాలనుస్మరించు కుం టూవారికి ఘనంగా అశ్రునివాళులర్పించారు. ఈ కార్యక్రమం ఏ ఎస్ ఐ తుక్కయ్య, దేవిదాస్, జమేధర్ అంజయ్య, మల్లేశం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా శ్రీమతి కసిరెడ్డి సింధూరెడ్డి నియామకం

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి

నియోజకవర్గం అక్టోబర్ 21.

చందానగర్ బిజెపి కాంటెస్టెడ్ కార్పోరేటర్, బిజెవైఎం తెలంగాణా మాజీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కసిరెడ్డి సింధూరెడ్డిని బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా నియమించారు. ఈ విషయాన్ని బిజెవైఎం జాతీయ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు డాక్టర్ హేమాంగ్ జోషి మంగళవారం నాడు ప్రకటించారు. తెలంగాణకు చెందిన యువ మహిళా నాయకురాలికి జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చిన అగ్రనాయకత్వం నిర్ణయాన్ని పలువురు అభినందించారు.

నా పూర్తి సమయాన్ని పార్టీ అభివృద్ధి కోసం ఇస్తా - కసిరెడ్డి సింధూ రెడ్డి.

పార్టీ నాపై నమ్మకం ఉంచి కార్పోరేటర్ గా అవకాశం ఇచ్చింది. ప్రజలనుంచి మంచి మద్దతు లభించింది.



పార్టీ నాకు తెలంగాణ బిజెవైఎం ఉపాధ్యక్ష పదవి ఇచ్చింది. యువమోర్చా ఇచ్చిన పిలుపులను తూచ తప్పకుండా ఆచరించి, పనిచేశా. నేడు నాకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చిన భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఇచ్చే అన్ని పిలుపులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నా శక్తి మేరకు కృషి చేస్తా. నా దేశానికి, పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కి, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ కి, యువమోర్చా జాతీయ అధ్యక్షులు హేమాంగ్ జోషి కి, రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు కి, కేంద్ర మంత్రులు గంగాపురం కిషన్ రెడ్డి కి, బండి సంజయ్ కి, పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి, ధర్మపురి అరవింద్‌కి, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండె గణేష్ కి, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం. రవికు మార్ యాదవ్ కి ధన్యవాదాలు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
-ప్రజల రక్షణ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు వెలకట్టలేనివి

జగిత్యాల, అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక):

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండ ప్రజల రక్షణ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు ఎప్పటికీ మరువలేనివని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు భద్రత కల్పించడం సమాజంలో శాంతి భద్రతలను కాపాడటం విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా






నిలవడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా కుటుంబాలకు దూరంగా ఉంటూ నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమయ్యే పోలీసు అధికారులు సిబ్బంది సేవలు అభినందనీయమని అన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసు శాఖ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలకు సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశ రక్షణ ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. విధి నిర్వహణలో ధైర్యం క్రమశిక్షణ అంకితభావం నిబద్ధతతో పని చేయడం ప్రతి పోలీసు అధికారి సిబ్బంది కర్తవ్యమని తెలిపారు. ప్రజల ఆస్తులు ప్రాణాలను రక్షించడం నేరాల నియంత్రణ అసాంఘిక కార్యకలాపాల అరికట్టడం మహిళలు చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యతలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా పోలీసు శాఖను సంప్రదించాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సత్వర న్యాయం సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సాయిబాబా పల్లకి సేవ

-భజనలు, కీర్తనలతో నామస్మరణతో పురవీధులు

ఆత్మకూర్: అక్టోబర్ 21, (తెలంగాణ పత్రిక):

సాయి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆత్మకూరు షిరిడి సాయిబాబా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి రాంపల్లి పవన్ కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా, భజనలు, కీర్తనల మధ్య సాయిబాబాను పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో ధుని



పూజ, సమాధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కోమాండ్ల చంద్రారెడ్డి, శోభ దంపతులతో పాటు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ముదిరాజ్ కుల పెద్దగా బయ్య రవికుమార్

- కులస్తుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తా



ఆత్మకూర్, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు గ్రామ ముదిరాజ్ కుల పెద్దగా బయ్య రవికుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో కుల పెద్దగా ఎన్నుకున్న ముదిరాజ్ కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ కులస్తుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ముదిరాజ్ కులస్తులకు అందేలా కృషి చేస్తానని రవికుమార్ తెలిపారు. గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఐక్యతను పెంపొందిస్తూ, అందరి సహకారంతో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానని , బాధ్యతాయుతంగా పనిచేస్తానని బయ్య రవికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భయ్య రామకృష్ణ, భాష బోయిన పైడి, సాగర్, భయ్యా పైడి, బయ్య రాజు, మాజీ అధ్యక్షులు గుండెబోయినబిక్షపతి, గుండబోయిన శ్యామ్, వెంకటరమణ, కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మాజీ అధ్యక్షులు, కుల పెద్దకు ఘన సన్మానం

-ఆత్మకూరు ముదిరాజ్ సంఘం భవనంలో ఆత్మీయ సత్కారం



ఆత్మకూరు: అక్టోబర్ 21, (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవనంలో ఆత్మకూరు ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి, మాజీ కుల పెద్ద మనిషి భయ్యా కుమారస్వామిని ముదిరాజ్ కులస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి తమ గౌరవాభిమానాలను చాటుకున్నారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధికి, కుల ఐక్యతకు సేవలందించిన వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన శ్యామ్, బయ్య రవికుమార్, బయ్య రాజు, వీర్ల విద్య సాగర్, పైడి, అశోక్,ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య సిబ్బంది వేతన సవరణ కావాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వినితిపత్రం



జగిత్యాల అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):

నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య విభాగంలో వర్క్ చేస్తున్న డాక్టర్లు వివిధ క్యాడర్లో పనిచేస్తున్న సిబ్బంది వేతన సవరణ కావాలని పిఆర్సీలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత పెంచాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ అనేది ఒకప్పుడు యూపీఏ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశ వ్యాప్తంగా ఒక ప్రభుత్వ విధానం ఉండాలని దేశ ప్రజలందరికీ వైద్యం అందాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రారంభించిందని తెలిపారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విషయంలో మీ వంతు సహకారం ఉండాలని కోరారు. సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగస్తుల అందరికీ 1,2 తేదీలలోనే జీతాలు వస్తున్నాయని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలోనే అత్యధికంగా పల్లె దావఖానలు తీసుకురావడం జరిగిందని ఇప్పుడున్న పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులు ఎంతగా ఉన్నా మీ డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలను పరిష్కరించే అంశంలో నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

ఘనంగా ధమ్మ చక్ర పరివర్తన్ దివస్



తానూర్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో మంగళవారం భారతీయ బౌద్ధ మహసభ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పవార్ సుర్యకాంత్ ఆధ్వర్యంలో 70వ దమ్మచక్ర పరివర్తన్ దివస్ ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌతమ్ బుద్ధునికి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్పై షేక్ జుబేర్ పంచశీల జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ నేటి తరం యువత మహనీయులను పూర్తిగా తీసుకోని ముందుకెళ్లాలన్నారు మహనీయులు సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు ఉన్నత చదువులతో ప్రయోజకులు అయినప్పుడు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పవర్ కిషన్ లక్ష్మణ్ భగవాన్ గౌతమ్ శ్రీకాంత్ సిద్ధార్థ సునీల్ సూర్యాప్రకాష్ ఆరోస్ సురేష్ కరీం ఖాన్ రఫీక్ ఖాన్ గ్రామ పెద్దలు,బౌద్ధ ఉపాసకులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దసరా వేడుకలు

-చెడు పైన మంచి సాధించిన విజయానికి ప్రతిక: సర్పంచ్ సుగంధ మాధవ్ రావ్ పాటిల్



తానూర్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించుకుని దసరా (విజయదశమి) వేడుకలు మంగళవారం మండలంలో ఊరురా ఘనంగా నిర్వహించారు అమ్మవారి మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు మండల కేంద్రంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం అరుణ్ దేశ్ పాండే ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు వేదపండితులు సచిన్ పాఠక్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. జమ్మి ఆకులను ఒకరికొకరు ఇచ్చుకొని శుభాకాంక్షలుతె లుపుకున్నారువాహనపూజలు చేపట్టారు సాయి నగర్ కాలనీలోని దుర్గాదేవి మండపం దగ్గర ఇంక్విలాబ్ యూత్ ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుండ్లిక్, ఎస్పై షేక్ జుబేర్,ఆలయ కమిటీ అధ్యక్షులు పోశెట్టి, అనిల్ ,శివాజీ పటేల్, పండరీ,పోశెట్టి,గోవింద్ పాటిల్, రాములు,దెవిదాస్, నారాయణ్ , విఠల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో వృద్ధురాలి దారుణ హత్య.. బంగారు ఆభరణాల కోసమేనా

-74 ఏళ్ల రాములమ్మ హత్యపై అనుమానాలు.. ఘటనాస్థలంలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

సూర్యాపేట । అక్టోబర్ 21। తెలంగాణ పత్రిక ।

జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



హుజూర్‌నగర్: సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో వృద్ధురాలు దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. పట్టణంలోని పోలీస్ స్టేషన్ వెనుక బజారు, 6వ వార్డు పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీకి చెందిన మామిడి రాములమ్మ (74) హత్యకు గురయ్యారు. వృద్ధురాలి వద్ద ఉన్న బంగారు ఆభరణాల కోసమే ఈ హత్య జరిగి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే హత్యకు గల కారణాలు, ఆభరణాల చోరీ జరిగిందా లేదా అనే విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. సమాచారం అందుకున్న ఎస్ఐ చలికంటి నరేష్, పోలీసు సిబ్బందితో కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో సుందరయ్య నగర్ కాలనీలో ఆందోళన నెలకొంది. పోలీసుల విచారణ పూర్తయితేనే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

జగిత్యాల పట్టణ అభివృద్ధి ప్రజల సుఖసంతోషాలే ముఖ్యం

-జమ్మిగద్దె వద్ద షమీ పూజలో మున్సిపల్ చైర్‌పర్సన్ వాణిశ్రీనివాస్

జగిత్యాల, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని జమ్మి గద్దె వద్ద ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన షమీ పూజలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని జగిత్యాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని వాణి తెలిపారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించే షమీ పూజకు జగిత్యాలలో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని జమ్మి వృక్షానికి పూజలు చేసి జమ్మి ఆకులను బంగారంగా భావించి పరస్పరం పంచుకోవడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రజలకు అసౌకర్యాలు కలగకుండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్యం పరిసరాల పరిశుభ్రతతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించారు. వేడుక ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ నాయబ్ తహసీల్దార్ రాజేందర్ రావు కౌన్సిలర్లు సుంకేటి మమత అరవలక్ష్మి సిరిపురం శ్రీలత కోరే జయ వేముల శ్రీనివాస్ క్యాదాసు నవీన్ కూతురు శేఖర్ చీటి లక్ష్మీనారాయణ పిట్ట ధర్మరాజు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు ధైర్యసాహసాలు అంకితభావం ఎప్పటికీ మరువలేనివని

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

-అమరుల త్యాగాలు ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి

-పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు కుటుంబ సభ్యులకు పరామర్శ

జగిత్యాల, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):






విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" చేసి మరణించిన పోలీసు అమర వీరులకు పోలీసు అధికారులు సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు ధైర్యసాహసాలు విధి పట్ల అంకిత భావం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల రక్షణలో భాగంగా 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్ఎ ీ ఎఫ్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా నేరాల నియంత్రణ ఉగ్రవాదం వామపక్ష తీవ్రవాదం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ ప్రకృతి వైపరీత్యాలు అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది కష్టపడి ఎన్నో వ్యక్తిగత త్యాగాలు చేస్తూ ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పని చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను కూడా స్మరించుకోవడం మన బాధ్యత అని తమ కుటుంబ సభ్యులను కోల్పోయినప్పటికీ ధైర్యంగా ముందుకు సాగుతున్న అమరవీరుల కుటుంబాల త్యాగం సహనం మనోధైర్యం ఎంతో గొప్పవని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల త్యాగాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు పోలీస్ స్టేషన్ల ఓపెన్ హౌస్ కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు అమరవీరుల కుటుంబ సభ్యులతో సమావేశాలు వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పోలీస్ శాఖకు ప్రజలకు మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ధైర్యసాహసాలు సేవాభావం అంకితభావం జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజల భద్రతకు శాంతిభద్రతల పరిరక్షణకు సమాజ సేవకు పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనశీత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ డిఎస్పీ లు పురుషోత్తం రెడ్డి రాములు రవి కుమార్ సిఐలు ఎస్ఐలు పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మెట్టుపల్లి గ్రామంలో అంగ రంగ వైభవంగా ముగిసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

-కార్యక్రమానికి సహకరించిన దాతలకు, భక్తులకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీ పెండెం రాజేందర్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:

(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 21



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు 11 /10 /2026 ఆదివారం రోజున ప్రారంభమై ,20 /10 2026 మంగళవారం రోజున ముగిసినది. గ్రామంలో మొట్టమొదటిసారిగా ప్రతిష్టించిన ,దుర్గామాత విగ్రహాన్ని మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి రాజకుమార్ బహహరించారు. మొగుళ్ళపల్లి పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ శ్రీ కొమురోజు శ్రీనివాస్ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు యార రవికుమార్, కాసిడి రంజిత్ రెడ్డి కొమరోజ్ కరుణాకర్ శ్యామల భరత్ గూడపు శ్రీనివాస్ పాలరపు నితీష్ రెడ్డి కంకటి అరవింద్ గూడెపు రామచంద్రు 9 మంది మాలా ధారణ చేసి, 9 కలశాలను ప్రతిష్టించి, వేద పండితులైన శ్రీ ధబ్బెడ సంతోష్ షేర్మా దుర్గామాతను ప్రతిరోజు ఒక అవతారంలో అలంకరించి వేదమంత్రాలతో, పూజలు చేసినారు 9వ రోజు రాజరాజేశ్వరి మాతగ అలంకరించి చివరి పూజలను 9 మంది కళాకారులచే, ప్రాచీన సంప్రదాయాలైన, భరతనాట్యం హార్మోనియం తబలా డోలకు భరతనాట్యం నాటక పద్యాలు ఉపన్యాసాలు పౌరాణిక కథలు పిల్లలచె నృత్యము. కవితలు మహిళల కోలాటం, భక్తులను మంత్రముగ్ధులను చేసినవి. మంగళవారం ఉదయం విజయదశమి రోజున 6 గంటలకు గ్రామ దేవతలైన శ్రీ మహాలక్ష్మి భూలక్ష్మి బొడ్రాయి కనక దుర్గ పోచమ్మ పెద్దమ్మ గడి మైసమ్మ బీరప్ప దేవతలకు మరియు మూలవిరాట్ భక్తాంజనేయ స్వాముల వారికి ఆలయ దేవతలకు నూతన వస్త్రాలతో కొబ్బరి కాయలతో గుమ్మడికాయలతో పూజలు చేసి దుర్గామాతకు ఉద్వాసన పూజ చేసినారు. అనంతరం దుర్గా మాత నిమజ్జనానికి గ్రామ పురి వీదులలో శోభా యాత్రగా బయలుదేరగా వందలాది మంది భక్తులు మహిళలు పిల్లలు పురుషులు కోలాటాలతో డ్యాన్సులతో ఎండను సైతం లెక్కచేయకుండా మధ్యాహ్నం ఒంటి గంట వరకు శోభాయాత్ర చేసి అనంతరం మొగుళ్ళపల్లి పెద్ద వాగు వద్ద కు తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బ్రహ్మశ్రీ సంతోష్ శర్మ కి విగ్రహ దాతకు అన్నదాన దాతకు, పిలువగానే వచ్చిన కళాకారులకు విరాళాలు ఇచ్చిన దాతలకు భక్తులకు గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన ఆంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ పెండం రాజేందర్ .

దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన లింగయ్య యాదవ్ దంపతులు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 21.



అరూరు: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దుర్గామాత అమ్మవారికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ అభివృద్ధి విరాళదాత కసిరబోయిన లింగయ్య యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు చిరంజీవిమణినందన్, రిషిక పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ ఉపసర్పంచి, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ వార్డు సభ్యుల సమక్షంలో పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా లింగయ్య యాదవ్ దంపతులు అరూరు గ్రామ ప్రజలకు, వలిగొండ మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.

యూసుఫ్ పేటలో దుర్గమ్మ శోభాయాత్ర.. నృత్యాలతో హోరెత్తించిన భక్తులు







-కోలాటాలు.. నృత్యాల మధ్య కోలాహలంగా దుర్గమ్మ నిమజ్జనం!
-పురవీధుల్లో అమ్మవారి శోభాయాత్ర సంబరం
-భక్తి పారవశ్యంలో యూసఫ్ పేట!
-భక్తిశ్రద్ధలతో అమ్మవారి చీరల వేలం పాట!
-కోలాటాలు.. నృత్యాల మధ్య కోలాహలంగా దుర్గమ్మ నిమజ్జనం !

పాపన్నపేట, అక్టోబర్ 21:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో తొమ్మిది రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధల తో, నిత్య పూజలతో ఆధ్యాత్మిక వాతావరణంలో జరి గిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం అత్య ంత వైభవంగా ముగిశాయి. శరన్నవరాత్రులు ముగి ంపు సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మ వారి నిమజ్జన శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

పురవీధుల్లో ఆధ్యాత్మిక కోలాహలం

భక్తుల జయ జయ ధ్వానాలు, జై భవాని.. జై జై భవానీ నినాదాల నడుమ అమ్మవారి ఉత్సవ విగ్ర హాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శోభా యాత్ర యూసుఫ్ పేటలోని ప్రధాన పురవీధుల గుం డా అత్యంత కోలాహలంగా సాగాయి. మహిళల కోలాటాలు, యువకుల నృత్యాలు డాన్సులతో శోభా యాత్రకు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. దారి పొడ వునా భక్తులు అమ్మవారికి నీరాజనాలు అర్పిస్తూ, కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.

-ఈశ్వరాలయం వద్ద అమ్మవారి చీరల వేలం పాట

పురవీధుల గుండా సాగిన శోభాయాత్ర స్థానిక ఈశ్వరాలయం వద్దకు చేరుకున్న అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు నవరాత్రోత్సవాల్లో అమ్మవారికి సమర్పించిన పవిత్రమైన చీరలను భక్తుల సమక్షంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వేలం పాట వేశారు. అమ్మవారి అనుగ్ర హం, కృపా కటాక్షాలు, లభిస్తాయనే నమ్మకంతో భక్తులు ఈ వేలం పాటలో పాల్గొనడానికి పోటీప డ్డారు. అత్యధిక ధర పలికిన చీరలను దక్కించుకున్న భక్తులు తమ జన్మ ధన్యమైందని ఆనందం వ్యక్తం చేశారు.

కోలాటాలు, నృత్యాల నడుమ నిమజ్జనం

ఈశ్వరాలయం వద్ద వేలం పాట ముగిసిన అనంతరం మహిళలు వలయాకారంలో తిరుగుతూ వేసిన కోలాట నృత్యాలు, నడుమ పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో విలసిల్లాయి. అనంతరం భక్తులు మళ్లీ రా అమ్మ.. మమ్మల్ని చల్లగా చూడమ్మా అంటూ అమ్మ వారి విగ్రహాన్ని సమీప చెరువు వద్దకు శోభాయా త్రగా తరలివచ్చారు. చెరువు వద్ద శాస్త్రోక్తంగా పూజలు పూర్తి చేసి భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు చిన్నారులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలను కాపాడాలి.. వెంటనే సాగునీరు విడుదల చేయాలి

-ఎల్34, ఎల్35, ఎల్36 లిఫ్టుల ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్
-నడిగూడెం ఇరిగేషన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నేతలు, రైతుల ధర్నా
-అధికారులకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

సూర్యాపేట ।। అక్టోబర్ 21 ।। తెలంగాణ పత్రిక ।।

జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళానాయక్

మండలంలోని ఆయకట్టు రైతులకు తక్షణమే సాగు నీరు అందించి, ఎండిపోతున్న పంటలను కాపా డాలని డిమాండ్ చేస్తూ కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు నడిగూడెం మండల కేంద్ర ంలోని నీటిపారుదల శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎల్34, ఎల్35, ఎల్36 లిఫ్టుల ద్వారా వెంటనే నీటిని విడుదల చేసి స్థానిక ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇరిగేషన్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభ ద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు, రైతులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతులకు సకాలంలో సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తో ందని విమర్శించారు. పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. అందుబాటులో ఉన్న లిఫ్టులు, ప్రాజెక్టులు, కాలువల ద్వారా నీటిని విడుదల చేసి పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. నడిగూడెం ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఎదురుచూ స్తుంటే, నీటిని సమీపంలోని ఖమ్మం జిల్లా పాలేరు ప్రాంతానికి తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకో కుండా నీటి పంపిణీ చేపడితే వారు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

"ఎండుతున్న పంటలకు సాగునీరు ఎక్కడ ఉత్తమ్ కుమార్ రెడ్డి? కొత్త లిఫ్టులు రైతుల ప్రయోజనం కోసమా? మీ కమిషన్ల కోసమా?" అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. నడిగూడెం రైతుల సాగునీటి సమస్యపై మంత్రి తక్షణమే స్పందించి, ఎల్34, ఎల్35, ఎల్36 లిఫ్టుల ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చెరువులు నిండితే పంటలకు నీరు అందుతుందని ఆశించిన రైతులకు నిరాశ ఎదురవుతోందని, ప్రభు త్వం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవాలని అన్నారు. సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపో తారని హెచ్చరించారు. అందుబాటులో ఉన్న సాగు నీటి వనరులను సమర్థంగా వినియోగించి, చెరువు లను నింపడంతోపాటు ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్ కోరా రు. సాగునీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని ఇరిగేషన్ అధికా రులకు విజ్ఞప్తి చేశారు. నడిగూడెం మండల రైతాం గానికి సాగునీరు అందించే వరకు ప్రభుత్వం, నీటి పారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

అమరవీరుల త్యాగాలే పోలీస్ శాఖకు స్ఫూర్తి







-పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఘన నివాళులు అర్పించిన ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21:(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అమరవీరుల స్తూపం వద్ద విధి నిర్వ హణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం సాయుధ పోలీసులు "శోక్ శస్త్ర" నిర్వహించి అమరవీరులకు గౌరవ వందనం సమర్పి ంచారు. పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమి షాల పాటు మౌనం పాటించి వీరమరణం పొందిన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. గత ఏడాది నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా విధి నిర్వ హణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల పేర్లను ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ చదివి వినిపిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తూ, విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమ రవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. వారి త్యాగాలు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైన్యంతో జరిగిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన పది మంది పోలీస్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా 1962 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించా రు. 2025 సెప్టెంబర్ 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 154 మంది పోలీస్ సిబ్బందిని ఈ సందర్భ ంగా స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నలు గురు పోలీస్ సిబ్బంది ఉన్నారని పేర్కొన్నారు. దేశ భద్రత, అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఉగ్రవాదం, నక్సలిజం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలకు రక్షణ కల్పించేం దుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది సేవలు అభిన ందనీ యమని అన్నారు.అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినా రాయణ, పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు.

తానూర్ పోలీస్ స్టేషన్ లో ఆయుధ వాహన పూజ

తానూర్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)





విజయదశమి పండుగను పురస్కరి ంచుకొని మంగళవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ప్రత్యేక ఆ యుధ వాహన పూజ కార్యక్రమాన్ని ఎస్సై షేక్ జుబేర్ ఆధ్వర్యంలో నిర్వహించారు అర్చకులు సచిన్ పాఠక్ సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు ఈ సందర్భంగా పోలీస్ శాఖకు చెందిన ఆయుధాలు వాహనాలకు ఎస్ఐ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండుగను పురస్కరించుకొని ఆయుధ పూజ నిర్వహించడం ఒక గొప్ప సంప్రదాయమని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిక గా విజయదశమి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. సమాజంలోని చెడును పారద్రోలి ప్రజలకు రక్షణ కల్పిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు ప్రజల భద్రత లక్ష్యంగా పోలీస్ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. మండల ప్రజలకు పోలీసు అధికారులకు సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

జడ్జిగా లక్ష్మీప్రసాద్ ఎంపిక.. షాద్‌నగర్‌కు గర్వకారణం

-విద్యతోనే జీవితంలో ఉన్నత స్థానాలు సాధ్యం
-లక్ష్మీప్రసాద్‌ను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)



పట్టుదల, కృషి, విద్య పట్ల అంకితభావంతో లక్ష్యాలను సాధించవచ్చని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన ఆగీరు లక్ష్మీప్రసాద్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ నివాసానికి వెళ్లి ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు. ఆయన తల్లిదండ్రులు ఆగీరు వెంకటేష్, చంద్రకళ దంపతులను కూడా ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్య మనిషి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకో వాలని, తమ ప్రతిభతో గ్రామానికి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడతారని, వారి త్యాగాలకు తగిన ఫలితం అందించేలా ప్రతి ఒక్కరూ జీవితంలో రాణించాలని అన్నారు. జూనియర్ సివిల్ జడ్జిగా లక్ష్మీప్రసాద్ ఎంపిక కావడం షాద్‌నగర్ ప్రాంతానికి గర్వకారణమని, ఆయన సాధించిన విజయం ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో న్యాయమూర్తిగా ప్రజలకు న్యాయం అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆగీరు రవికుమార్ గుప్తా, సామాజికవేత్త కేకే కృష్ణ, గుట్ట రాజు, కౌన్సిలర్ రాజు నాయక్, మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఘనంగా రావణాసుర పద

- దసరా వేడుకలకు భారీగా తరలివచ్చిన ప్రజలు.ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షుడు ఎనగాల వెంకటరామిరెడ్డి



ఆత్మకూర్, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలో దసరా ఉత్సవాల్లో భాగంగా రావణాసుర దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరీ రాజు, గ్రామ ప్రజల సహకారంతో నిర్వాహకులు ఈ వేడుకలను వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షుడు ఎనగాల వెంకటరామిరెడ్డి హాజరై రావణా సుర దహనాన్ని తిలకించారు. దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఆత్మకూరు మండలం లోని పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రావణాసుర దహనంతో మండల కేంద్రంలో పండుగ సందడి నెలకొ ంది. ప్రజలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని తిలకిం చారు. గ్రామ ప్రజల సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పలువురు అభినందించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

వైభవంగా దసరా వేడుకలు

-చెడు పైన మంచి సాధించిన విజయానికి ప్రతిక: సర్పంచ్ విజయ - రవి



మొగుళ్ళపల్లి :21అక్టోబర్(తెలంగాణ పత్రిక)



చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించుకుని దసరా (విజయదశమి) వేడుకలు మంగళవారం మండలంలో ఊరురా ఘనంగా నిర్వహించారు అమ్మవారి మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు మండల కేంద్రంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం సర్పంచ్ విజయ - రవి ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. జమ్మి ఆకులను ఒకరికొకరు ఇచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు వాహనపూజలు చేపట్టారు. సమ్మక్క - సారలమ్మ గద్దెల వద్ద వేముల కిరణ్ అధ్యక్షణ రావణ దహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ రఫి,ఎస్సై సురేష్, ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు - కోటేశ్వరరావు తిప్పరాపు సురేందర్ మండల నాయకుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎనుముల తిరుపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చెంది తిరుపతి రెడ్డి

-దసరా శుభాకాంక్షలు తెలిపిన షాద్‌నగర్ కాంగ్రెస్ నేతలు
-ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి ఎనుముల తిరుపతి రెడ్డి




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక)

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎనుముల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికీ విజయాలు చేకూరాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ బెంది సురేందర్ రెడ్డి, షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నియోజకవర్గ చైర్మన్ జాంగారి రవి, షాద్‌నగర్ టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ ఖాన్, టౌన్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు సింగపగ అనిల్ కుమార్, చించెడ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దసర పండుగ వేడుకలు

ముధోల్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవా రం ప్రజలు దసర పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రెవెన్యూ శాఖ అధికారులు, వీడీసీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా భాజా భజంత్రీలతో ఊరేగింపుగా వెళ్లి శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని జమ్మి పంచుకొని పండుగ శుభా కాంక్షలు తెలుపుకున్నారు. దసరా పండుగ వేడుకల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముందస్తుగా ఈవో ఆన్వర్ ఆలీ ఆధ్వర్యంలో విద్యుత్, దీపాలు, తదితర ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం







-ప్రజలకు నిబద్ధతతో సేవ చేయడమే అమరవీరులకు నిజమైన నివాళి
-ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం.. చట్టాన్ని గౌరవిస్తాం.. న్యాయాన్ని పరిరక్షిస్తాం
-సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్

సూర్యాపేట అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్

ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ అన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు వీరుల సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం, పోలీసు ఫ్లాగ్ డే సందర్భంగా బుధవారం సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన 154 మంది పోలీసు అమరవీరుల పేర్లను అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి స్మరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కేవలం అమరులైన పోలీసులను స్మరించుకునే రోజు మాత్రమే కాదని, వారి త్యాగాల నుంచి స్ఫూర్తి పొంది ప్రజలకు మరింత నిబద్ధతతో సేవలందించాలని సంకల్పం తీసుకునే రోజని తెలిపారు. ప్రజలు తమ కుటుంబాలతో ప్రశాంతంగా జీవించేందుకు, సమాజంలో శాంతిభద్రతలు కొనసాగేందుకు పోలీసు సిబ్బంది నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నారని చెప్పారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు ఎలాంటి భయం లేకుండా జీవించేలా ప్రజలకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, అది బాధ్యత, నిబద్ధత, సేవాభావంతో కూడిన పవిత్రమైన కర్తవ్యమని అన్నారు. విధి నిర్వహణలో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ఎదురవుతుందో తెలియని పరిస్థితుల్లోనూ ప్రజల రక్షణే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతారని తెలిపారు. పోలీసు యూనిఫాం కేవలం దుస్తులు మాత్రమే కాదని, ప్రజలు పోలీసు శాఖపై ఉంచిన నమ్మకానికి, గౌరవానికి ప్రతీక అని ఎస్పీ పేర్కొన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు. అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు న్యాయం అందిస్తూ, చట్టాన్ని గౌరవిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో ముందుండాలని పోలీసు సిబ్బందికి పిలుపునిచ్చారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలందించడం ద్వారా పోలీసు అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళి అర్పించాలని ఎస్పీ కె. నరసింహ పేర్కొన్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా దసరా వేడుకలు







-పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ముస్లిం, క్రైస్తవ సోదరులకు ఆత్మీయ విందు
-కులమతాలకు అతీతంగా ప్రేమాభిమానాలతో ముందుకు సాగాలి: పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట ॥ అక్టోబర్ 20 ॥ తెలంగాణ పత్రిక ॥
జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ ॥

మతసామరస్యం, సోదరభావం, ఐక్యతను చాటుతూ సూర్యాపేటలో దసరా విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ముస్లిం, క్రైస్తవ సోదరుల కోసం ప్రత్యేకంగా దసరా వేడుకలు నిర్వహించి, ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం మతసామరస్యానికి, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా ఒకరినొకరు గౌరవించుకుంటూ, పరస్పర ప్రేమాభిమానాలతో ముందుకు సాగినప్పుడే సమాజంలో నిజమైన ఐక్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి సూర్యాపేట నిదర్శనమని, అన్ని మతాల ప్రజలు సోదర భావంతో కలిసి మెలిసి జీవించడం ఈ ప్రాంత ప్రత్యేకత అని తెలిపారు. పండుగలు కేవలం ఆచారాలకే పరిమితం కాకుండా, మనుషుల మధ్య ఆత్మీయతను పెంపొందించి, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేయాలని అన్నారు. అన్ని మతాల పండుగలను గౌరవిస్తూ, ప్రతి ఒక్కరితో ఆత్మీయ సంబంధాలను కొనసాగించడం మన సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

దేవి నవరాత్రుల సంప్రదాయ నిర్వహణకు సన్మానం

-బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జై హనుమాన్ ఉత్సవ కమిటీ సభ్యుడు రాజారాం రెడ్డికి సన్మానం

బొంరాస్‌పేట్, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా దేవి నవరాత్రి ఉత్సవాలను హైందవ సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించేందుకు కృషి చేసిన జై హనుమాన్ ఉత్సవ కమిటీ సభ్యుడు రాజారాం రెడ్డిని బీజేపీ మండల శాఖ నాయకులు ఘనంగా సన్మానించారు. సంప్రదాయబద్ధంగా ఉత్సవాలు నిర్వహించిన కమిటీలను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఈ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి నవరాత్రి ఉత్సవాల్లో తుంకిమెట్లకు మొదటి స్థానం, మెట్లకుంటకు రెండో స్థానం లభించినట్లు తెలిపారు. సంప్రదాయ పద్ధతుల్లో, డీజే హోరు లేకుండా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో యువత సంప్రదాయాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలను కాపాడి భావితరాలకు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు కృషి చేసిన రాజారాం రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్య నాయుడు, జిల్లా మాజీ ఓబీసీ కార్యవర్గ సభ్యుడు నాగూరావు, వీరశైవ సంఘం మండల అధ్యక్షుడు ఉప్పు జగదీశ్వర్, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చంపేటలో హోరాహోరీగా కబడ్డీ పోటీలు

-విజేత జట్లకు బహుమతుల ప్రదానం.. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం

మంగపేట, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):



దసరా పండుగను పురస్కరించుకొని మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామంలో కబడ్డీ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. జై కిసాన్ యువ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడి తమ ప్రతిభను చాటుకున్నారు. విజయదశమి సందర్భంగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటగాళ్లను ప్రోత్సహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు సామ మల్లారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ చిట్టిమల్ల రజిత, సమ్మయ్య నగదు బహుమతులు అందజేసి అభినందించారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫెండర్‌లకు పల్లె రమేష్, నాగుల సతీష్ ప్రత్యేక నగదు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి, ఐకమత్యం, సోదరభావం పెంపొందుతాయని తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. పండుగల సందర్భంగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ యువ రైతు సంఘం నాయకులు కాటూరి నాగయ్య, పగిడిపల్లి జయరాజు, పల్లె శోభన్ బాబు, మండల రమేష్, కాటూరి మల్సూర్, బల్లెం మాణిక్యం, దార ధర్మయ్య, దార సమ్మయ్య, ఎలిషాల సమ్మయ్య, మద్దెల ఎల్లయ్య, పగిడిపల్లి మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో స్తంభంపై నుంచి జారిపడ్డ హెల్పర్







-విధి నిర్వహణలో ప్రమాదం

-ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాటం

-ఫీడర్ ఆన్ చేయడంలో పొరపాటే ప్రమాదానికి కారణమని గ్రామస్థుల ఆరోపణ

నంగునూరు, అక్టోబరు 21(తెలంగాణ పత్రిక):

ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు విధులు నిర్వహిస్తున్న ఓ విద్యుత్ హెల్పర్ ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేటలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. విద్యుత్ స్తంభంపై మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో వస్తాదుల లక్ష్మయ్య షాక్‌కు గురై స్తంభంపై నుంచి కిందపడిపోయాడు. తీవ్ర గాయాలతో రక్తస్రావం కావడంతో స్థానికులు వెంటనే స్పందించి ఆస్పత్రికి తరలించారు.

మరమ్మతులు చేస్తుండగా అనుకోని ప్రమాదం

వివరాల్లోకి వెళ్తే.. నంగునూరులోని విద్యుత్ ఉపకేంద్రం నుంచి సిద్ధన్నపేట ఫీడర్‌కు ఎల్‌సీ (లైన్ క్లియర్) తీసుకున్న లక్ష్మయ్య, గ్రామంలో విద్యుత్ స్తంభంపై ఉన్న సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేపట్టాడు. ఈ క్రమంలో విద్యుత్ ఉపకేంద్రంలో ఫీడర్ నిర్వహణకు సంబంధించి జరిగిన పొరపాటు కారణంగా సిద్ధన్నపేట ఫీడర్‌కు విద్యుత్ సరఫరా అయినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో స్తంభంపై పనిచేస్తున్న లక్ష్మయ్య ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై కింద పడిపోయాడు.

స్థానికుల మానవత్వం.. సకాలంలో ఆస్పత్రికి తరలింపు

ప్రమాదాన్ని గమనించిన స్థానికులు క్షణం ఆలస్యం చేయకుండా లక్ష్మయ్యను రక్షించేందుకు ముందుకొచ్చారు. తీవ్ర గాయాలతో బాధపడుతున్న అతడిని వెంటనే సిద్ధిపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం లక్ష్మయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు సకాలంలో స్పందించి ఆస్పత్రికి చేర్చడంతో ప్రాణాపాయం తప్పినట్లు సమాచారం. రోజువారీ విధుల్లో భాగంగా విద్యుత్ మరమ్మతులు చేస్తూ ప్రమాదానికి గురైన కార్మికుడి పరిస్థితి స్థానికులను కలచివేసింది.

చిన్న పొరపాటు.. కార్మికుడి ప్రాణాలకు ముప్పు

విద్యుత్ ఉపకేంద్రంలో ఫీడర్ ఆన్ చేసే సమయంలో జరిగిన పొరపాటే ఈ ప్రమాదానికి కారణమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఎల్‌సీ ఇచ్చిన ఫీడర్‌ను కాకుండా మరో ఫీడర్‌ను ఆన్ చేయాల్సిన క్రమంలో పొరపాటు జరిగి సిద్ధన్నపేట ఫీడర్‌కు విద్యుత్ సరఫరా అయిందని వారు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రజలకు వెలుగులు అందించేందుకు నిరంతరం శ్రమించే విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత శాఖ అధికారులపై ఉంది. ఫీడర్ నిర్వహణలో సమన్వయం, ఎల్‌సీ విధానాల అమలు, మరమ్మతులు పూర్తయ్యే వరకు విద్యుత్ సర ఫరా నిలిపివేత వంటి భద్రతా చర్యలను కచ్చి తంగా పాటించాల్సిన అవసరం ఉంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రమాదానికి దారితీసిన కారణాలను గుర్తించాలని, బాధ్యుల నిర్లక్ష్యం తేలితే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతు న్నారు. అదే సమయంలో ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న లక్ష్మ య్య త్వరగా కోలుకోవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

ఎల్లమ్మ ఆలయంలో భక్తుల పూజలు




ముధోల్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కారేగాం ఎల్లమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలను చేసి మొక్కులను తీర్చుకున్నారు.ప్రతి ఏడాది దసరా పండుగ సందర్భంగా గ్రామంలో ఎల్లమ్మ మాతాకు నైవేద్యాలను సమర్పించి మేకలు,కోళ్ళ ను బలి ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ రావుల గంగారెడ్డి ఆలయంలో పూజలను చేశారు.ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం నుండి ప్రజలను కాపాడాలని అమ్మవారికి కోరుకున్నారు.అనంతరం వీడీసీ సభ్యులు కర్రోళ్ల ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బంటుముత్యం, టిఆర్ఎస్ యువ నాయకులు కాసారం శ్రీకాంత్,గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

వైభవంగా దసరా వేడుకలు

-చెడు పైన మంచి సాధించిన విజయానికి ప్రతిక: సర్పంచ్ అల్లే విజయ - సాంబయ్య



మొగుళ్ళపల్లి:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)



చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించుకుని దసరా (విజయదశమి) వేడుకలు మంగళవారం కోర్కిశాల గ్రామం లో ఘనంగా నిర్వహించారు అమ్మవారి మండపంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారిని ఊరేగింపు చేసి నిమజ్జనం చేశారు.దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం సర్పంచ్ అల్లే విజయ - సాంబయ్య ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. జమ్మి ఆకులను ఒకరికొకరు ఇచ్చుకొని శుభాకాంక్షలుతెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిని కవిత- అనిల్, కమలాపురం విజేందర్,బండారి ఓదెలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన మెదక్ బి.ఆర్.ఎస్ నేతలు



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 21 అక్టోబర్

దసరా పండుగను పురస్కరించుకొని మాజీ డిప్యూటీ స్పీకర్, బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డిని మెదక్ బి.ఆర్.ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొంపల్లి లోని పద్మా దేవేందర్ రెడ్డి నివాసానికి వెళ్లిన మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ వారిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఆత్మీయ కలయికలో నాయకులు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆప్యాయంగా ముచ్చటించుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యత, స్నేహభావం, పరస్పర సహకారం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ తో పాటు యువ న్యాయవాది జీవన్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, మైనంపల్లి రంగన్న, కసాపురం కిరణ్, శ్రీకాంత్ సాగర్, చేదల అరుణ్, ఆంజనేయులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధమ్మచక్ర పరివర్తన దినోత్సవం వేడుకలు

-డీజే సౌండ్ ల మధ్య యువకుల నృత్యాలు

ముధోల్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ తో పాటు వివిధ గ్రామాల్లో ధర్మచక్ర పరివర్తన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బౌద్ధ విహారాలు- కమ్యూనిటీ హాళ్ల ముందర పంచశీల జెండాను ఆవిష్కరించి గౌతమ బుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు దీప ధూప పూజలు చేశారు.1956 అక్టోబర్ 14న నాగపూర్ లోని దీక్ష భూమిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఐదు లక్షల అనుయాయులతో కలిసి బౌద్ధ మతాన్ని స్వీకరించారు. దీన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలను ప్రతిష్ఠించి ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. యువకులు, చిన్నారులు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. శోభాయాత్రను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన బౌద్ధ ఉపాసకులు, దళితులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అదేవిధంగా గ్రామాల్లో సైతం ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచానికి శాంతి అహింసాయుత మార్గాన్ని చూపిన బుద్ధుని బోధనలు అనుసరణీయమన్నారు. ముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులచే గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఇల్లంతకుంట మండల వ్యాప్తంగా ఘనంగా దసరా వేడుకలు



ఇల్లంతకుంట అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇల్లంతకుంట గ్రామంలో సర్పంచ్ మామిడి రాజు ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ దేవతల రాతి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి, ఆచారం ప్రకారం సొరకాయ బలి ఇచ్చారు.అనంతరం డప్పు చప్పుళ్లతో ఊరు వాగు ఒడ్డున ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు వద్ద జమ్మి పూజ చేశారు. గ్రామస్తులు జమ్మి ఆకు కోసం పోటీపడి ఆకులు తెంపుకుని, ఒకరికొకరు జమ్మి ఆకులు ఇచ్చిపుచ్చుకుని ఆలింగనం చేసుకున్నారు. అదేవిధంగా హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాల చివరి రోజు లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీ డ్రాలో స్కూటీ బహుమతిని ముత్తా విద్యాధర్ సన్నాఫ్ అనిల్, వెంకటాపూర్ గెలుచుకున్నారు. లడ్డు వేలం పాటలో రూ. 11,516కు ఎర్రోజు రవితేజ గెలుచుకున్నారు. అనంతరం అమ్మవారి నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి రాజు, ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ, వార్డు సభ్యులు రాకం, సుమన్, అంతటి శ్రీకాంత్, మామిడి శీను, కునబోయిన రఘు తదితరులు పాల్గొన్నారు.



దసరా ఉత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (: తెలంగాణ పత్రిక) అక్టోబర్ 21

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు గ్రామ ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ, దసరా మరియు దుర్గామాత శెవన్నవరాత్రి ఉత్సవాలు వేడుకలను విజయవంతం చేసిన ఆడపడుచులకు, గ్రామ ప్రజలకు, పెద్దలకు యువతకు, నాయకులకు, మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా గ్రామ పంచాయతీ పాలకవర్గం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్

గ్రామ పార్టీ అధ్యక్షుడు బుడిగ వెంకటేశ్వర్లు



నేరేడుచర్ల అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)

మన ప్రజా నాయకుడు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో మన కల్లూరు నుండి సోమవారం వరకు 2 కోట్ల 20 లక్షలతో దాదాపుగా రెండు కిలోమీటర్లు రోడ్డు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తంకుమార్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.

హెడ్ కానిస్టేబుల్ గడపలే బాబు మృతి పోలీస్ శాఖకు తీరని లోటు.. అంత్యక్రియల్లో పాల్గొన్న ఎస్పీ.జి.జానకి షర్మిల

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)



నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో విషాదం నెలకొంది. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గడపలే బాబు (ఎజ 2228), విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో గత రాత్రి బైంసా పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. హెడ్ కానిస్టేబుల్ గడపలే బాబు స్వగ్రామమైన నిర్మల్ జిల్లా తానూర్ మండలం బెంబేరా గ్రామంలో నేడు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,హాజరై, ఆయన పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారితో మాట్లాడి వారి బాధను పంచుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, పోలీస్ శాఖ కుటుంబానికి అండగా ఉంటుందని, అవసరమైన సహకారం అందిస్తుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,హెడ్ కానిస్టేబుల్ గడపలే బాబు మృతి పోలీస్ శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆయన అందించిన సేవలు గుర్తుండిపోతాయని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ ఎస్. సాయికిరణ్ ముధోల్ సీఐ రవీందర్ నాయక్, తానూర్ ఎస్ఐ షేక్ జుబేర్ ఖాన్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దండేకర్ సాయికుమార్, పోలీస్ సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు పాల్గొని గడపలే బాబుకు నివాళు లర్పించారు.

జోగు యాకయ్య కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక చేయూత



పాలకుర్తి,అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన జోగు యాకయ్య (తండ్రి: సాయిలు) ఇటీవల అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు గ్రామస్తులు మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. జోగు యాకయ్య కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న గ్రామస్తులు, స్నేహితులు, దాతలు తమ వంతు సహాయంగా విరాళాలు సేకరించి రూ. 10000 ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.

ఎర్రబెల్లి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు

పాలకుర్తి అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అనపర్తి యాదగిరి, సూడిద రాజు, సూడిద ప్రదీప్, సంతోష్, సందీప్ అనపర్తి ప్రశాంత్ లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారందరికీ గులాబీ కడువలు కప్పి పార్టీలో ఆహ్వానించిన, మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, వావిలాల గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి



-విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు

-సంస్మరణ సభలో కలెక్టర్

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 21అక్టోబర్

శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం అక్టోబర్ 21 పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మెదక్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు. ముందుగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి



నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులను నిర్వహిస్తూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. విరామం లేకుండా అనునిత్యం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా జిల్లా లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో అలాగే అకాల వర్షం వచ్చినప్పుడు ప్రకృతి విపత్తులు తలెత్తినప్పుడు తదితర సందర్భలల్లోప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ అధికారులు భాగస్వామ్యం అవుతున్నారన్నారు. ప్రతి రోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ముందుకు వెళ్లే పోలీస్ అధికారులు స్ఫూర్తిదయాకమన్నారు.పోలీస్ అమరుల త్యాగాలను



వృధా కానివ్వకుండా, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం గా విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా లో శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మారు తున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకు ంటూఅతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థులను పట్టుకుంటు న్నారన్నారు. అమరవీరుల కుటుంబాలకు గిఫ్ట్ ప్యాక్ లు కలెక్టర్ ,ఎస్పీఅందించారు. వ్యాచారచన పోటీ లలో ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు ప్రధా నం చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ డీవి శ్రీనివాసరావు అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సిం గ్ ,సిఐలు, ఎస్సైఓ, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు పద్మాదేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు



-గ్రామస్థులతో ఆత్మీయ పలకరింపు..

-దేవి యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం..

పాపన్నపేట, అక్టోబర్ 21:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం కొడపాక గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా బుధవారం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి యూత్ కమిటీ సభ్యులు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామస్థులు పద్మాదేవేందర్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపి ఆప్యాయంగా పలకరించారు. వారితో ఆమె కొద్దిసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ..దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నవరాత్రి



ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కొడపాక గ్రామ సర్పంచి కాశీనాథ్‌రావు, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జగన్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచులు సంగప్ప, సంజీవరెడ్డి, బద్రి, మల్లేశం, శ్రీనాథ్‌రావు, నాయకులు బాలరాజు, శంకర్‌గుప్తా, దత్తు, చారి, దుర్గయ్య, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశం సెట్, మల్లేశం, సాయివర్ధన్‌గౌడ్, దేవి యూత్ సభ్యులు నాగభూషణం, చారి, చన్‌బసప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

- తొమ్మిది రోజుల పాటు ఘనంగా వేడుకలు
- వైభవంగా పురవీధుల్లో శోభాయాత్ర
- భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జనం..

ఆత్మకూర్, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామా ల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. మండల కేంద్రంలోని పోచమ్మ సెంటర్ వద్ద దుర్గామాత సమితి, పాత బస్టాండ్‌లోని కపిల్ గోల్డ్ షాపు వద్ద హిందూ ధర్మ పరిరక్షణ సమితి, అలాగే పెంచికలపేట, నీరుకుళ్ల తదితర గ్రామా ల్లోనూ దేవి శరన్నవరాత్రి వేడుకలను నిర్వాహకులు ఘనంగా



ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విజయద శమిని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా ఉద్వాసన పలికారు. అనంతరం ఆయా ప్రాంతాల్లోని చెరువుల్లో దుర్గామా



త విగ్రహాలను భక్తుల జయజయధ్వానాల మధ్య ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేశారు. దీంతో తొమ్మిది రోజుల పాటు భక్తి, ఆధ్యాత్మిక శోభతో సాగి న శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంపై పడకుండా చూడమ్మా

-దుర్గమ్మను వేడుకున్న ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి..

-పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష

మంగపేట, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):

మంగపేట మండలంలోని రాజుపేట, రమణక్కపేట, వాడగూడెం గ్రామాల్లో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం అమ్మవారి నిమజ్జన కార్యక్రమాల్లో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఆమె ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ములుగు నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దుర్గామాతను ప్రార్థించారు. ప్రజలందరికీ దసరా పండుగ శు భాకాంక్షలు తెలిపారు.గ్రామాల్లో గత పది రోజులుగా భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించగా, అమ్మవారి నిమజ్జన కార్యక్రమాల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కర్రి నాగేంద్రబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శానం నిర్మల, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

బడిశా ఆదినారాయణ, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కొంకతి సాంబశివరావు, మల్లూరు హేమాచల ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రంగారి సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇందారపు లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ, బోనుగు హనుమంతరావు, చందర్లపాటి శ్రీనివాస్, చిట్యాల బాలకృష్ణ, మాటూరి నరహరి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి

-ఎం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి

(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 21



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి జరుపుకుంటామని, చెడును దూరం చేసి మంచితో స్నేహం చేయడమే దసరా పండుగ ముఖ్య ఉద్దేశమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం విజయదశమి సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ వధ, దసరా ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్‌లతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. మున్సిపల్ పాలకవర్గం సమక్షంలో ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూలి.. ప్రపంచంలో పూలను పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు దసరా పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. జమ్మి చెట్టును పూజించడం, పెద్దల ఆశీర్వాదాలు తీసుకోవడం తెలంగాణ ప్రజల ఆచారమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటని, భూపాలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సింగరేణి, జెన్‌కోతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో భూపాలపల్లి జిల్లాను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. దసరా పండుగ చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. రావణ దహనం ద్వారా చెడును అంతం చేయాలనే సందేశంతో పాటు మనలోని అహంభావం, దురాశ, అసత్యం వంటి దుర్గుణాలను తొలగించుకోవాలనే నైతిక సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మండలంలో దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, విజయాలు, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించడం, పుట్టిన గడ్డను గౌరవించడం తెలంగాణ ప్రజల ప్రత్యేకత అని అన్నారు. ప్రకృతితో మమేకమై పండుగలను జరుపుకోవడం మన సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ మహిళా శక్తిని గౌరవించడంతో పాటు, మహిళల అభ్యున్నతికి తోడ్పడటం, వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కల్పించడం వంటి విలువలను చాటుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు పాలక వర్గం, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

-వారి సేవలు పోలీస్ శాఖకు ఆదర్శం

-జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)





నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈరోజు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల, పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...

దేశ సరిహద్దుల్లో సైనికులు దేశాన్ని రక్షిస్తే, రాష్ట్రంలో అంతర్గత భద్రతను కాపాడుతూ ప్రజలకు భరోసా కల్పించేది పోలీసులని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల రక్షణలో పోలీసులు అహర్నిశలు విధులు నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో చైనా సైనికులతో పోరాడుతూ ప్రాణాలర్పించిన సీఆర్‌పీఎఫ్ జవాన్ల త్యాగానికి గుర్తుగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి కుటుంబాలకు అండగా నిలవడం, వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం మనందరి బాధ్యత అని అన్నారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చి, జ్ఞాపికలను అందజేశారు. ఈ ఏడాది విధి నిర్వహణలో అమరులైన పోలీసుల పేర్లతో కూడిన రోల్ ఆఫ్ హానర్‌ను అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి చదివి వినిపించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల స్మారక స్థూపానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల,తో పాటు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ నిర్మల్ డీఎస్పీ పి. శ్రీనివాస్,సీఐలు,ఆర్ఐలు,ఎస్ఐలు,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన రిటైర్డ్ ఏఎస్సై రాజేశుని శ్రీనివాస్

జగిత్యాల, అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక):



జగిత్యాలలో మానవత్వాన్ని చాటే సంఘటన చోటు చేసుకుంది. శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో ఉంటున్న ఒక అనాథ వ్యక్తి మృతి చెందగా ఆశ్రమ అధ్యక్షుడు రిటైర్డ్ ఏఎస్సై రాజేశుని శ్రీనివాస్ అతనికి అంత్యక్రియలు నిర్వహించి పెద్ద మనసు చాటుకున్నారు.

అసలు విషయం ఏంటంటే:

గత తొమ్మిది నెలల క్రితం శ్రీనివాస్ అనే వ్యక్తి మతిస్థిమితం లేక రోడ్లపై తిరుగుతుండగా కొందరు గమనించి రాజేశుని గుట్ట జగిత్యాలలోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. అప్పటి నుండి ఆశ్రమంలోనే ఉంటున్నాడు. బుధవారం ఉదయం లేచి ఆరోగ్యం బాగాలేదని చలిగా ఉందని చెప్పి టీ తాగి బెడ్ షీట్ కప్పుకొని పడుకున్నాడు. ఆశ్రమ మేనేజర్ మోటూరి నాగలింగం డాక్టర్ ను తీసుకువచ్చి చూపించగా అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.విషయం తెలుసుకున్న ఆశ్రమ నిర్వాహకులు వెంటనే వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసి చింతకుంట వద్ద గల శ్మశానంలో హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా రాజేశుని శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ ప్రధాన కార్యదర్శి రంగు రాజయ్య కోశాధికారి కప్పల చంద్రమౌళి మేనేజర్ మోటూరి నాగలింగం ఆశ్రమ నిర్వాహకులు వృద్ధులు పాల్గొన్నారు. పేగు బంధం లేకపోయినా కేవలం పేరు బంధంతో అనాథ శవానికి అన్నీ తానై నిలిచిన రాజేశుని శ్రీనివాస్ సేవలను ఆశ్రమ నిర్వాహకులు వృద్ధులు కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ – ఇంకా ఎవరైనా అనాథ వృద్ధులు ఉంటే తమ ఆశ్రమంలో చేర్చుకుంటామని అలాగే ప్రజలు తమ జన్మదినం వివాహ వార్షికోత్సవం పెద్దల జయంతి వర్ధంతి రోజులను ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో జరుపుకొని వారికి భోజన సదుపాయం కల్పించవచ్చని తెలిపారు.

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన నందనం నాయకులు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 21

యాదాద్రి భువనగిరి జిల్లా నందనం గ్రామానికి చెందిన యువకులు, మాజీ సర్పంచ్ సత్యం గౌడ్ సమక్షంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జమ్మి ఆకును అందించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో నందనం గ్రామానికి సంబంధించిన పలు విషయాలను నాయకులు చర్చించారు. ఈ కార్యక్రమంలో నందనం గ్రామానికి చెందిన యువకులు, నాయకులు పాల్గొన్నారు.

వెళ్లి రావమ్మ దుర్గమ్మ

-దుర్గామాత శోభయాత్రలో చిన్నారులు నృత్యాలు



తాసూర్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండలంలో ఆయా గ్రామాల్లో బుధవారం దుర్గామాత కు ఘనంగా వీడ్కోలు పలికారు. దుర్గమ్మ వెళ్లి రావమ్మ అంటూ భక్తులు వేడుకున్నారు. మండల కేంద్రంలో నెలకొల్పిన అమ్మవారి ప్రతిమల శోభయాత్రను పూర్వవీధుల గుండా నిర్వహించారు యువత మహిళలు చిన్నారులు కోలాటం వేస్తూ నృత్యం చేస్తూ సందడి చేశారు. అనంతరం బాసర నదిలో ప్రతిమలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై షేక్ జుబేర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం జిల్లా ఎస్పీ



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్, 21, తెలంగాణ పత్రిక.

చందుర్తి మండలం లింగంపేట అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించి, నివాళులర్పించిన జిల్లా ఎస్పీ.పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఎస్పీ మహేష్ బి.గితే పరామర్శ.శాంతి భద్రతల పరిరక్షణకై విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ మహేష్ బి గితె పేర్కొన్నారు. జిల్లాలోని చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో ఉన్న పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) నిర్వహించి, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శస్త్ర్" నిర్వహించి, మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 154 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.....శాంతి భద్రతల పరిరక్షణకై సవాళ్లను ధీటుగా ఎదురించి, ప్రాణాలను సైతం త్యాగం చేసి, విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని పేర్కొన్నారు. జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని, వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, విధి నిర్వహణలో భాగంగా ఎన్నో జఠిలమైన సవాళ్లు ఎదురవుతున్నా అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామని అన్నారు.దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు.ఈకార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు, వారి యొక్క సమస్యలను ఎస్పీ గారు ఆరా తీశారు.వారు విన్నవించిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు.పోలీస్ అమరవీరులను స్మరిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ, క్యాండిల్ ర్యాలీ, రన్, ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈకార్యక్రమంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

ఆపదలో స్నేహబంధం.. ఐలయ్య కుటుంబానికి మిత్రుల భరోసా

-ఆపదలో అండగా నిలిచిన పదో తరగతి మిత్రులు

-స్నేహితుడి కుటుంబానికి రూ.36 వేల ఆర్థిక సాయం



పెద్దవంగర, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):

ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి పదో తరగతి మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన చింతల ఐలయ్య నెల రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కొడకండ్ల జెడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో 2007--08 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న అతడి స్నేహితులు స్పందించారు. వివిధ గ్రామాలకు చెందిన మిత్రులంతా కలిసి రూ.36 వేల ఆర్థిక సాయం సేకరించి బుధవారం ఐలయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఐలయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయి కష్టాల్లో ఉన్న ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మిత్రులు తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. కష్టసమయంలో తోడుగా నిలిచిన స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో నరేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, సోమన్న, ప్రవీణ్, రేణుక, మధు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి రహిత జగిత్యాల జిల్లానే మన లక్ష్యం

- జిల్లా వైద్యాధికారిణి సుజాత

-నేటి నుండి జగిత్యాల జిల్లాలో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జి. సుజాత

జగిత్యాల, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):

కుష్టు వ్యాధి రహిత జగిత్యాల జిల్లానే లక్ష్యంగా జిల్లాలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్.సి.డి.సి) నిర్వహించనున్నట్లు జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. సుజాత తెలిపారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు ఎ.ఎన్.ఎం లు పీ.హెచ్.సి/యూ.పీ.హెచ్.సి ఆరోగ్య బృందాల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టు అనుమానితులను గుర్తిస్తారని తెలిపారు.

కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలు:

కుష్టు అనుమానితులను గుర్తించడం ప్రారంభ దశలోనే వ్యాధిని నిర్ధారించడం ఉచిత ఎండీ చికిత్స అందించడం చేతులు కాళ్లు ముఖంలో శాశ్వత వైకల్యాలను నివారించడం వంటి కార్యక్రమాలను చెప్పాడుతామన్నారు. స్పర్శ తెలియని తెల్లటి ఎర్రటి లేదా రాగి రంగు మచ్చలు చర్మంపై బొడిపెలు గడ్డలు చేతులు కాళ్లలో తిమ్మిర్లు బలహీనత నొప్పి తెలియని పుండ్లు చేతివేళ్లు వంగిపోవడం పాదాల్లో వైకల్యాలు ముఖంలో అసాధారణ మార్పులు ఉన్నట్లయితే వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ప్రజలు తమ ఇంటికి వచ్చే ఆరోగ్య బృందాలకు సహకరించాలని లక్షణాలు ఉంటే దాచకుండ తెలియజేయాలని అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి ప్రతి అనుమానిత కేసును గుర్తించి వెంటనే పీ.హెచ్.సి /యూ.పీ.హెచ్.సి కి రిఫర్ చేయాలని ఏ ఒక్క కేసు కూడా మిస్ కాకుండ చూడాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సహకరించాలని కోరారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయం చేయవచ్చని ముందస్తు గుర్తింపు సకాలంలో చికిత్సతో వైకల్యాలను నివారించవచ్చని తెలిపారు. మనందరి సంకల్పం – ప్రతి ఇంటికి చేరుదాం ప్రతి కేసును గుర్తిద్దాం ప్రతి రోగికి చికిత్స అందిద్దామని పిలుపునిచ్చారు.

ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ప్రమాదకర గుంత



కరీంనగర్ అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్లోని ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో రోడ్డుపై భారీ గుంత ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు మూలమలుపు వద్ద గుంత ఏర్పడంతో రాత్రివేళ ద్విచక్ర వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది భారీ వాహనాల రాకపోకులతో రోడ్డు దెబ్బతిని గుంత ఏర్పడిందని స్థానికులు చెప్తున్నారు అధికారులు వెంటనే స్పందించి గుంతను పూడ్చడం తో పాటు వర్షాలకు మళ్లీ గుంతలు ఏర్పడకుండా చేపట్టాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణము చర్య తీసుకోవాలని కోరుతున్నారు ప్రజలు

సామాన్య రైతు బిడ్డకు సముచిత ప్రాధాన్యం

-సిద్ధిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా చల్లారం మల్లారెడ్డి

నంగునూరు, అక్టోబరు 21(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిలా నంగునూరు మండలం తిమ్మాయి పల్లిలోని సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన చల్లారం మల్లారెడ్డికి రాజకీయంగా కీలక బాధ్యతలు దక్కాయి. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఆయనను నియమిస్తూ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తిమ్మాయిపల్లికి చెందిన చల్లారం మల్లారెడ్డి సామాన్య రైతు. తనకు ఉన్న వ్యవసాయ భూమిలో వివిధ పంటలతోపాటు కూరగాయలు సాగు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సామాన్య కుటుంబ నేపథ్యం,సామాజిక చైతన్యం కలిగిన మల్లారెడ్డి వ్యవసాయం చేసుకుంటూనే కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సేన ఏర్పాటు చేసిన వెంటనే కవితను కలిసి ఆ పార్టీలో చేరారు. అప్పటినుంచి తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమంలో



చురుగ్గా పాల్గొన్నారు. మల్లారెడ్డి అంకిత భావాన్ని గుర్తించిన కవిత తెలంగాణ రక్షణ సేన సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారు. తనకు సముచిత ప్రాధాన్యత కల్పించి, కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

నమ్మకానికి తగ్గట్టుగా పనిచేస్తా..

తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు చల్లారం మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.

ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలు..

పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని మల్లారెడ్డి తెలిపారు. ప్రజలకు చేరువగా ఉంటూ, పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతానని వెల్లడించారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన నాయకుడికి నియోజకవర్గ స్థాయిలో కీలక బాధ్యతలు దక్కడం ప్రాధాన్యత సంతరించుకుంది.

అమ్మ నాన్న మరణించి అనాధగా మారిన బాలిక

-11.సంవత్సరాలకి అమ్మానాన్న దూరం

-అవలిక కు మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహాయం

-15000 వేయిల రూపాయలు,50 కిలోల సన్న బియ్యం సహాయం చేసిన మా అమ్మ నాన్న ఫౌండేషన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా బైంసా పట్టణం బట్టి గల్లీకి చెందిన కనికరం సాయినాథ్ ఆరు సంవత్సరాల క్రితం చనిపోయారు అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ మూడు రోజుల క్రితం అవలిక తల్లి గారైన గంగామణి చనిపోవడం జరిగింది వారిద్దరు మరణించడంతో అనాధగా మారిన అవలిక తన తల్లి అంత్యక్రియలు చేయడానికి డబ్బులు లేక బాధపడుతున్న విషయం తెలుసుకున్న మా అమ్మానాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆంజనేయులు ఆ అమ్మాయికి మనసున్న దాతలు సహాయం అందజేయమని సామాజిక మాధ్యమాలలో కోరడం జరిగింది. దానికి స్పందించిన దాతలు ఆదిలాబాద్, హైదరాబాద్, తిరుపతి, విజయవాడ,నిర్మల్, బాసర్, లోకేశ్వరం, తదితర ప్రాంతాల నుంచి వారికి తోచిన



విధంగా దాదాపు 14, 664 రూపాయలు పంపడం జరిగింది. అదేవిధంగా మా అమ్మ నాన్న ఫౌండేషన్ తరపున 50 కిలోల సన్న బియ్యం నిత్యవసర సరుకులు, కొద్ది మొత్తాన్ని కలిపి ఆ చిన్నారికి ఈరోజు వారి దగ్గర బందుల కాలనీవాసుల సమక్షంలో 15000 రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఇట్టి దీనగాథ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా స్పందించి సహాయం అందించిన ప్రతిఒక్క ధాతకు పేరుపేరునా పాదాలకు నమస్కరిస్తున్నాను ఈ కార్యక్రమంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు, బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సుంకేట పోశెట్టి మా అమ్మానాన్న ఫౌండేషన్ డైరెక్టర్ ఎస్. ప్రకాష్ మునీరోద్దీన్ ముత్తన్న తదితరులు పాల్గొన్నారు

బతుకమ్మ వేడుకల్లో దళితుడిపై దాడి అమానుషం

-ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

-ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం బాధితుడికి న్యాయం చేయాలి

-ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహా

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని రేగడి ఘనాపూర్ గ్రామంలో బతుకమ్మ వేడుకల సందర్భంగా దళిత వ్యక్తిపై దాడి జరిగినట్లు వస్తున్న ఆరోపణలను ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహా తీవ్రంగా ఖండించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సమయంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. కులవివక్షకు, దాడులకు తావులేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని, అలాంటి పండుగ వేడుకల సందర్భంగా దళితులపై దాడులు జరిగినట్లు ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోందని చిలకమర్రి నరసింహా అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, హక్కులు ఉండాలని, కులం పేరుతో ఎవరినీ అవమానించడం, వేధించడం వంటి చర్యలను సహించరాదని స్పష్టం చేశారు.

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని చిలకమర్రి నరసింహా కోరారు. దాడి జరిగినట్లు ఆధారాలతో నిర్ధారణ అయితే, ఘటన స్వభావాన్ని బట్టి సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం నిబంధనలను పకడ్బందీగా అమలు చేసి బాధితుడికి న్యాయం చేయాలని అన్నారు.

బాధిత కుటుంబానికి అండగా నిలవాలి

బాధిత కుటుంబానికి అండగా నిలవడంతో పాటు, వారికి అవసరమైన భద్రత కల్పించాలని, ఇలాంటి ఘటనలు



పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కులవివక్షకు వ్యతిరేకంగా సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా నిలవాలని, ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చిలకమర్రి నరసింహా డిమాండ్ చేశారు.

కొనరావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే





రాజన్న సిరిసిల్ల, అక్టోబర్, 21, తెలంగాణ పత్రిక.

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా బుధవారం రోజున కొనరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తనిఖీ చేశారు. ఈసందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా బాధ్యతగా మెలగాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని,విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.ఆధునిక సాంకేతిక వ్యవస్థపై అధికారులు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్టుల వంటి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో. పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,డయల్ 112 కు కాల్ రాగానే పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.ఎస్పీ వెంట సిఐ రవికుమార్, ఎస్.ఐ రామ్మోహన్, సిబ్బంది ఉన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యాచరణ

-శంషాబాద్‌లో రేపు సన్నాహక సమావేశం..
హాజరుకానున్న మంత్రి శ్రీధర్ బాబు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నేతలతో గురువారం కీలక సమావేశాన్ని నిర్వహించనున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన కార్యాచరణ, నాయకుల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, ఎన్నికల విజయానికి చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు సమావేశానికి ప్రాధాన్యతనిచ్చి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీ నాయకత్వం కోరింది. చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్,



పీఏసీఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మరియు మండల పరిధిలోని సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు సమావేశానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మైనారిటీ సెల్, ఎస్సీ సెల్, ఓబీసీ సెల్‌తో పాటు ఇతర అనుబంధ విభాగాల నాయకులు, కార్యవర్గ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు సైతం పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో పార్టీ శ్రేణుల ఐక్యత, సమన్వయం, క్రియాశీలక భాగస్వామ్యం కీలకమని, ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేయడంలో ఈ సమావేశం కీలకంగా నిలవనుంది. ఈ మేరకు చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కామారెడ్డిలోఆకట్టుకున్న లేజర్ షో రావణ దహనం

-ముఖ్య నాయకులు హాజరు

కామారెడ్డి, అక్టోబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాలకు విశేష స్పందన లభించింది. కామారెడ్డి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి జనాలు భారీగా తరలివచ్చి ఉత్సవాలను వీక్షించి హర్షం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ స్టేడియంలో దసరా పండుగ సందర్భంగా షబ్బీర్ అలీ ఫౌండేషన్, దసరా ఉత్సవాల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. స్టేడియం లోపల ఏర్పాటు చేసిన భారీ రావణ దహన కటౌట్ సెట్టింగ్ను, లేజర్ షోను వీక్షించేందుకు జిల్లా



ప్రజలు భారీగా తరలివచ్చారు. స్టేడియం మొత్తం జనంతో కిక్కిరిసిపోయింది. ముందుగా నిర్వహించిన లేజర్ షో ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. డీజే పాటలకు యువత కేరింతలు కొట్టారు. అనంతరం రావణ దహనం నిర్వహించారు. క్రాకర్స్ తో రావణుడిని దహనం చేయడంతో స్టేడియం ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. భారీ క్రాకర్స్ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్



బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు స్టేడియం చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను క్రమబద్ధీకరించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా పండగ సందర్భంగా షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా ఇంద్ర గాంధీ స్టేడియంలో లేజర్ షో నిర్వహిస్తామని ఎందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. దసరా ఉత్సవాల సందర్భంగా లేజర్ షో కు హాజరై విజయవంతం చేసినందుకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కంఠరెడ్డి తిరుపతి రెడ్డికి బీఆర్ఎస్ శ్రేణుల దసరా శుభాకాంక్షలు

-నిజాంపేట్ మండలం కల్వకుంట గ్రామములో కంఠరెడ్డి నివాసంలో సందడి..
-ఆప్యాయంగా పలకరించుకున్న నాయకులు, కార్యకర్తలు..

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 21 అక్టోబర్

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులతో కల్వకుంట సందడి నెలకొంది.ఈ సందర్భంగా ఆయను ఆప్యాయంగా పలకరించిన నాయకులు, కార్యకర్తలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం



కొద్దిసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. విజయదశమి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రజలంతా ఐకమత్య



ంతో, సోదరభావంతో ముందుకు సాగాలని కోరారు. పండుగలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, స్నేహితులతో పాటు నాయకులు, కార్యకర్తల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం చిరస్మరణీయం కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,అక్టోబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

విధి నిర్వహణలో పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పోలీస్ కార్యాలయ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి నివాళులర్పించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల స్ఫూర్తి, విలువలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని తెలిపారు. సమాజ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందాలంటే శాంతిభద్రతలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. దేశ



సరిహద్దుల్లో సైనికులు, దేశ అంతర్గత భద్రతలో పోలీసులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం త్యాగం చేస్తూ ప్రజల రక్షణకు అంకితమవుతున్నారని తెలిపారు. అటువంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని అన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ

జేస్తూ, వారు భవిష్యత్తులో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఉంటే ఏ సమయంలోనైనా తనను వచ్చి కలవవచ్చని, వెంటనే వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ దేశం కోసం, రాష్ట్రం కోసం విధి నిర్వహణలో తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజు అక్టోబర్ 21 అని తెలిపారు. ఆ మహనీయుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

ఓదెల దుర్గామాతను దర్శించుకున్న మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 21

ఓదెల: గ్రామంలోని దుర్గామాతను మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ మంచి జరగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా అమ్మవారి మండపం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



క్యాన్సర్ బాధితుడికి సకాలంలో తెల్ల రక్త కణాల అందజేత

-దసరా పండుగ రోజు రక్త దానానికి ముందుకు రావడం అభినందనీయం
-44 వ సారి రక్త దానం చేసిన లక్కబత్తిని రవికుమార్



కామారెడ్డి ,అక్టోబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఎల్లంపేట గ్రామానికి చెందిన చిన్న రాజయ్య (45) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండడంతో వైద్యులు అత్యవసరంగా ఏ పాజిటివ్ తెల్ల రక్త కణాలు అవసరమని తెలియజేయడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు ను సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందించి రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి 44 వ సారి తెల్ల రక్త కణాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి కుటుంబాలతో ఆనందంగా సంతోషంగా గడుపుతారు కానీ నిస్వార్థపరులైన రక్తదాతలు ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడడానికి పండుగను సైతం పక్కనపెట్టి తెల్ల రక్త కణాలను అందజేయడం అనేది లక్కబత్తిని రవికుమార్ మానవత్వానికి నిదర్శనంగా కనబడుతుందని అన్నారు. ఎవరికి ఏమైతే మనకేంటి మనం బాగున్నాం కదా మనకు ఇతరులతో ఏమి సంబంధం అనుకునే నేటి సమాజంలో ఎలాంటి సంబంధం లేకపోయినా రక్త బంధంతో ప్రాణాలు కాపాడుతున్న రక్తదాతలు నిస్వార్థ సేవకులని వారి సేవలను గుర్తించాల్సిన అవసరం సమాజానికి ఎంతైనా ఉందని అన్నారు. రక్తదాతకు అభినందనలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు కార్యకర్తలు



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 21

దసరా పండుగను పురస్కరించుకొని కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిని మెదక్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈరోజు ఆయన వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు శేరి సుభాష్ రెడ్డి గారికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తూ పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు.

17 ఏళ్ల తర్వాత తిప్పాపూర్ గ్రామానికి బస్సు సేవలు పునఃప్రారంభం

-రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి , అక్టోబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గం, భిక్కనూర్ మండలం తిప్పాపూర్ గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరింది. దాదాపు 17 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడంతో గ్రామస్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ షబ్బీర్ అలీ మంత్రి గారి దృష్టికి తీసుకురావటంతో బస్సును మంజూరు చేసి, ఈరోజు ప్రారంభించారు. దసరా పండుగ సందర్భంగా గ్రామానికి బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడంతో మహిళలు, విద్యార్థులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న బస్సు సౌకర్యం పునరుద్ధరణతో గ్రామ ప్రజలకు రవాణా ఇబ్బందులు తగ్గనున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, ఇతర ప్రయాణికులకు ఈ బస్సు సేవలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లింగారెడ్డి, సొసైటీ చైర్మన్లు భీంరెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, సర్పంచ్ రేఖ సుదర్శన్, మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మహిపాల్, ఆర్టీసీ అధికారులు, గ్రామస్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తిప్పాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్ధరించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సౌకర్యం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



ఇల్లంతకుంట అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక



మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి అక్షయ్ మరియు పొత్తూర్ గ్రామానికి చెందిన సంజయ్ మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో బైకుపై పొత్తూరు నుండి కందికట్కూర్ కు వస్తుండగా ప్రమాదం జరిగింది. మార్గమధ్యలో కుక్క అడ్డురావడంతో దానిని తప్పించబోయి బైకు అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సంజయ్ కు గాయాలు కాగా, అక్షయ్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అక్షయ్ మృతి చెందాడు.ఈ ఘటనపై స్థానిక ఎస్సై ఉపేంద్ర చారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వనదుర్గమ్మ చెంత కిక్కిరిసిన భక్తజనం

-వాహన పూజకు పోటెత్తిన భక్తులు

-అట్టహాసంగా సాగిన వనదుర్గమ్మ నిమజ్జన కార్యక్రమం

-గ్రామ గ్రామాన ముగిసిన దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు

-ఘనంగా వీడ్కోలు పలికిన గ్రామస్తులు



పాపన్నపేట, అక్టోబర్ 21:(తెలంగాణ పత్రిక)

వాగులు, వంకలు.. కొండలు, కోణాలు.. దాటి వచ్చిన భక్త జనంతో మంగళవారం ఏడుపాయల వనం జనారణ్యమైంది. ఏడుపాయల్లో కొలువు తీరిన వనదుర్గమ్మను విజయదశమి రోజున భక్తులు దర్శించి తరించారు. ఎటు చూసినా జనమే జనంతో ఏడుపాయల క్షేత్రం హోరెత్తింది. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి వనదుర్గమ్మను దర్శించుకునేందుకు, నూతన, పాత వాహనాలకు పూజలు నిర్వహించేందుకు భక్తులు వందలాదిగా తరలివచ్చారు. దీంతోపాటు తొమ్మిది రోజులుగా అట్టహాసంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చివరి రోజైన మంగళవారం పురస్కరించుకొని వన దుర్గ మాతను రాజరాజేశ్వరి దేవి రూపంలో పసుపు రంగు వస్త్రంతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

అట్టహాసంగా సాగిన దుర్గమ్మ నిమజ్జనం


దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భాగంగా చివరి రోజైన మంగళవారం విజయదశమిని పురస్కరించుకొని వన దుర్గమ్మ రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం వనదుర్గమ్మ ఉత్సవ విగ్రహాన్ని గోకుల్ షెడ్ నుంచి పల్లకి సేవ నిర్వహించి ఏడుపాయల పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి ఏడుపాయల్లో ఒక్కటైన మంజీరా నది పాయలో ఈమధ్యనం కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడలు నరేందర్ గౌడ్, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాన్సువాడలో నిరంకుశ పాలన

-మదన పడుతున్న కాంగ్రెస్ జెండా మోసిన నాయకులు

-సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి

కామారెడ్డి, అక్టోబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నిరంకుశ పాలన దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ జెండా మోసిన వారిని పక్కన పెట్టి భాజపా వారికి పదవులు కేటాయించడం ఇంతవరకు సమంజసం పార్లమెంట్ సభ్యుడు సురే ష్ షెట్కర్ సైతం మౌనం ఎందుకు బాన్సువాడ స్థానికున్ని నేను కలియుగ దైవం సాక్షిగా ప్రమాణం చేశాను బాన్స్వాడ లోనే ఉంటాను అని బాన్సువాడ కాన్జెన్సీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. బలమైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చాం అధిష్టానం ఇప్పటికైనా స్పందించాలి లేకుంటే బాన్స్వాడలో కాంగ్రెస్ బలహీనం పడటం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ నాయకులకు తీపి కబురు: కార్పొరేషన్ల భర్తీపై సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ కీలక భేటీ.. ఆశావహుల్లో ఉత్సాహం

అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక



రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా వేచిచూస్తున్న నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. నామినేటెడ్ పదవులు, పీసీసీ కార్యవర్గ కూర్పుతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభుత్వం, కాంగ్రెస్ అధిష్టానం వేగంగా అడుగులు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు మహేశ్?కుమార్ గౌడ్ మంగళవారం ప్రత్యేకంగా సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. వీలైనంత త్వరగా పదవులను భర్తీ చేయాలని ఇరు నేతలు సూత్రప్రాయంగా నిర్ణయించారు.

80 కార్పొరేషన్ చైర్మన్ పోస్టుల భర్తీకి కసరత్తు:

రాష్ట్రంలో కీలకమైన ఆర్టీసీ, పౌరసరఫరాలు, మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవులతో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ వంటి పదవుల భర్తీపై పార్టీ తీవ్రంగా దృష్టి సారించింది. గతంలో భర్తీ చేసిన 37 కార్పొరేషన్ల కాలపరిమితి ముగియడంతో, అందులో కేవలం ఆరేడు మందికి మాత్రమే తిరిగి అవకాశం కల్పించి, మిగిలిన చోట్ల కొత్త ముఖాలకు చోటు ఇవ్వాలని యోచిస్తున్నారు. కొత్తవి, పాతవి కలిపి దాదాపు 80 కార్పొరేషన్ చైర్మన్ పదవులతో సుమారు 50 మందితో కూడిన ప్రాథమిక జాబితా ఇప్పటికే సిద్ధమైనట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. పెద్ద పదవుల విషయంలో అధిష్టానంతో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు - సామాజిక సమీకరణలు:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు, ఓటర్ల నమోదుపై సీఎంకు పీసీసీ చీఫ్ వివరించారు. ఈ ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో బిసి నేతల్లో ఉన్న కొంత అసంతృప్తిని కూడా సీఎం దృష్టికి తెచ్చారు. అయితే, పార్టీపరంగా అన్ని కోణాల్లో ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని, ఎవరూ అపోహలు పడాల్సిన అవసరం లేదని సీఎం స్పష్టం చేశారు. అలాగే, గవర్నర్ కోటాలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల భర్తీపైనా చర్చ జరిగింది. ఇప్పటివరకు ప్రాతినిధ్యం దక్కని వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. ఇందులో ఒక స్థానాన్ని పద్మశాలి సామాజిక వర్గానికి కేటాయిస్తున్నట్లు సీఎం ఇప్పటికే ప్రకటించగా, మరో స్థానాన్ని బిసి వర్గానికి, మిగిలిన ఒక్క స్థానాన్ని మహిళ లేదా బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఇచ్చే ఆలోచనలో ఉన్నారు.

దీపావళి నాటికి పదవుల పండగ:

పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకాన్ని కూడా ఎలాంటి వివాదాలు లేని నాయకులతో వెంటనే పూర్తి చేయాలని సీఎం సూచించారు. దీపావళి పండుగ నాటికి నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేసి, పార్టీ కోసం కష్టపడిన నాయకులకు బహుమతి అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం...?

డాక్టర్స్ అకాడమీ ఆధ్వర్యంలో గ్రామీణ కబడ్డీ పోటీలు

21 అక్టోబర్, 2026 (తెలంగాణ పత్రిక)

ప్రదేశం: కొండాపురం గ్రామం (పాలకుర్తి మండలం, జనగామ జిల్లా)

విషయం: గ్రామ పంచాయతీల సర్పంచుల ఆధ్వర్యంలో కొండాపురంలో ఘనంగా ముగిసిన కబడ్డీ క్రీడా ఉత్సవాలు -- విజేతలకు బహుమతులు అందజేసిన ఉప్పల్ తహశీల్దార్ శ్రీ ఫూల్‌సింగ్ చౌహాన్ గారు

కొండాపురం (పాలకుర్తి):

జనగామ జిల్లా పాలకుర్తి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో అక్టోబర్ 18, 19 మరియు 20 తేదీలలో మూడు రోజుల పాటు ఉత్సాహభరితంగా సాగిన గ్రామీణ స్థాయి కబడ్డీ క్రీడా ఉత్సవాలు మంగళవారం రాత్రి అత్యంత ఘనంగా ముగిశాయి. గత ఐదారు సంవత్సరాల విరామం తర్వాత, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిం చేందుకు పెద్దతండా సర్పంచ్ లావుడ్యా బాలోజీ, మేకలతండా సర్పంచ్ లకావత్ సుధాకర్, మరియు విలేజ్ సర్పంచ్ కిరణ్ ల సముచిత ఆధ్వర్యంలో, డాక్టర్స్ నీట్ అకాడమీ (హైదరాబాద్) సౌజన్యంతో ఎుతీఅఎబ ఞ్ష్ఘ్రుశ్రీఖ యిఘ్రుఎుఖతీఖవ్ష్ఠశీ ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ క్రీడా సంబరాల్లో ఉమ్మడి కొండాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సీత తండా, కొండాపురం, పూసల తండా, లాల్మ తండా, పెద్ద తండా, మేకల తండాలతో పాటు పరిసర ప్రాంతాల నుండి క్రీడాకారులు భారీ సంఖ్యలో తరలివచ్చి హోరాహోరీగా తలపడ్డారు. దసరా మరియు సద్దుల బతుకమ్మ పండుగ వాతావరణంలో జరిగిన ఈ పోటీలను వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఘనంగా ముగింపు వేడుకలు - బహుమతుల ప్రధానోత్సవం:

ఈ క్రీడా ఉత్సవాల ముగింపు వేడుకలు సర్పంచుల సమక్షంలో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ ఫూల్‌సింగ్ చౌహాన్ గారు (తహశీల్దార్ - ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ - ఉప్పల్, ప్రధాన కార్యదర్శి - తెలంగాణ తహశీల్దార్ల సంఘం, విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.

విజేతగా నిలిచిన జట్లకు ముఖ్య అతిథి, సర్పంచులు మరియు నిర్వహణ కమిటీ సభ్యుల చేతుల మీదుగా ఈ క్రింది విధంగా నగదు బహుమతులు, షీల్డులను అందజేశారు:

-మొదటి బహుమతి:?10,000 మరియు విజేత షీల్డ్

-రెండో బహుమతి: ?7,000 మరియు రన్నరప్ షీల్డ్

-మూడో బహుమతి: ?5,000 మరియు షీల్డ్

-నాల్గవ బహుమతి: ?3,000 మరియు షీల్డ్

ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీ ఫూల్‌సింగ్ చౌహాన్ గారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకుని, యువత ప్రోత్సాహం కోసం స్వచ్ఛందంగా, రాజకీయేతరంగా ఈ పోటీలను తమ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి గ్రామీణ క్రీడలు యువతలో క్రమశిక్షణను, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. సర్పంచులు మరియు డాక్టర్స్ నీట్ అకాడమీ ప్రతినిధులు క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడా ఉత్సవాలను మొదటి నుండి దగ్గరుండి నడిపించి, క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించిన కబడ్డీ క్రీడా నిర్వహణ కమిటీ సభ్యులను గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు క్రీడాకారులు పాల్గొని ఈ క్రీడా ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తికి జలాభిషేకం

-శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు

కామారెడ్డి, అక్టోబర్ 21 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ముగిసిన సందర్భంగా బుధవారం అమ్మవారి ఉత్సవమూర్తికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు చేపట్టి అమ్మవారికి జలాభిషేకం చేశారు.ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వయంగా అమ్మవారి ఉత్సవమూర్తికి జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా ముగియడంతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అమ్మవారికి స్వయంగా జలాభిషేకం చేసే అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకున్నారు. శ్రీ చాముండేశ్వరి అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలం దరిపై ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ప్రార్థించారు. కాగా బిబిపేట మండలం జనగామ లోని దుర్గామాత అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తిచేసి అలంకరించిన ప్రత్యేక వాహనంపై అమ్మవారి విగ్రహాన్ని ఉంచి ప్రధాన వీధుల గుండా ఊరేగించి శోభాయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ



చైర్మన్ సిద్ధారెడ్డి పెద్ద రెడ్డి, పూజారి శరత్ చంద్ర, ధర్మకర్తలు ఎలం, రమేష్ ,వెంకటేశం బాలరాజు , జనగామలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త తీన్మయ గారి సుభాష్ రెడ్డి తో పాటు స్థానిక సర్పంచ్ మట్ట శ్రీనివాస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

గంట్లకుంటలో ఘనంగా దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

-భక్తిశ్రద్ధలతో అమ్మవారికి వీడ్కోలు.. ఆటపాటలతో హోరెత్తిన గ్రామ వీధులు





పెద్దవంగర, అక్టోబర్ 21:

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామంలో నవజ్యోతి యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్రను బుధవారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ముందుగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని సర్వాంగసుందరంగా అలంకరించి, భక్తుల జయజయధ్వానాల మధ్య నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. డప్పుచప్పుళ్లు, భక్తిగీతాలు, యువతీ యువకుల ఆటపాటలతో శోభాయాత్ర ఉత్సాహభరితంగా సాగింది. గ్రామ వీధులన్నీ భక్తుల సందడితో మారుమోగాయి.మహిళలు, యువతీ యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. దుర్గామాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని భక్తులు ప్రార్థించారు.భక్తి, సంప్రదాయం, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచిన దుర్గామాత నిమజ్జన శోభాయాత్రతో గంట్లకుంట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాన్ని నవజ్యోతి యూత్ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్తులు ఉత్సాహంగా నిర్వహించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

చేడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి

-మెదక్ పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి

-మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు



మెదక్జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 21

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం మెదక్ పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, రావణ దహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చేడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి నిలుస్తుంది. పండుగలు ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయి, సమాజంలో శాంతి, సామరస్యాలను బలోపేతం చేస్తాయి అని అన్నారు. మెదక్ పట్టణంతో పాటు మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. పట్టణాలు, గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇటీవలే మెదక్ పట్టణంలో సుమారు రూ.7.4 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్టు పేర్కొన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వర్షపు నీటి కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులతో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రాధాన్యత అని, మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపి, రాష్ట్రంలోనే అత్యుత్తమ నియోజకవర్గాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు.

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు పట్టించుకోని అధికారులు

-పైపుల లీకేజీతో వృథా అవుతున్న తాగునీరు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేదంటున్న గ్రామస్థులు



సూర్యాపేట జిల్లా/తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్/అక్టోబర్21:

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం నీరు పైపుల లీకేజీల కారణంగా వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిరియాల, చిన్న నేమిల గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పైపుల నుంచి నీరు లీకవుతూ విలువైన తాగునీరు వృథాగా పోతున్నప్పటికీ, సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.నీటి ఎద్దడి వేళ నీటి వృథా ఏమిటి ఒకవైపు వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడుతుందేమోనని ప్రజలు ఆందోళన చెందుతుంటే, మరోవైపు పైపుల లీకేజీల కారణంగా నీరు వృథాగా పోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రతి నీటి బొట్టును పొదుపుగావినియోగించుకోవాల్సిన సమయంలో, మిషన్ భగీరథ పైపుల నుంచి నీరు లీకవుతూ వృథా కావడం బాధాకరమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన కరువు మిరియాల, చిన్న నేమిల గ్రామాల్లో మిషన్ భగీరథ పైపుల లీకేజీ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి నీటి వృథాను అరికట్టాల్సిన అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించేనా ప్రజలకు తాగునీటిని అందించాల్సిన పథకం నీరు ఇలా వృథా అవుతుండటంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రజలకు తాగునీటిని అందించడం ఎంత ముఖ్యమో, అందుబాటులో ఉన్న నీటిని వృథా కాకుండా కాపాడటం కూడా అంతే ముఖ్యం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపుల లీకేజీలను అరికట్టి, విలువైన నీటిని సంరక్షించాలని మిరియాల, చిన్న నేమిల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేల పేరుతో పీఏ ల హవా!

-పోలీస్ స్టేషన్లు,రెవెన్యూ ఆఫీసుల్లో!

-పీఏలుఅడినంతడబ్బులు ఇస్తే రాచమర్యాదలు

-కాంట్రాక్టర్లు,పైరవీకారులు వస్తే పండుగే!

-పీఏల అక్రమాలవిషయం బాసులకు తెలియదా?

-కొన్నిచోట్లగన్ మ్యాన్ లు? పీఏలు రేట్లు ఇలా ఫిక్స్?



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ అక్టోబర్ 21:

కొందరు తెలంగాణ మంత్రు లు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో వ్యవహా రాలన్నీ వారి పీఏ ల కనుసన్నల్లోనే నడుస్తున్నాయని చర్చ జరుగుతున్నది. వారిని కాదని ఎవరూ ఒక అడుగు సైతం ముందుకు వేయలేరనే టాక్ నడుస్తున్నది. దీంతో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు సదరు పీఏలను ప్రసన్నం చేసుకోవాల్సి వస్తున్నది. లేకపోతే బాసులకు తమ గురి ంచి ఎక్కడ నెగెటివ్‌గా చెబుతారేమోననే భయంతో, అడిగిందల్లా సమ కూరుస్తున్నట్టు తెలుస్తున్నది. వివిధ పనుల కోసం ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసులకు, ఇంటికి వచ్చే విజిటర్స్‌కు ఒక్కో పనికి ఒక్కో రేటును ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి. ఇటీవల భద్రాచలం ఎమ్మె ల్యే వద్ద పని చేస్తున్న ఓ పీఏ ఉద్యోగాల పేరుతో రూ.కోట్ల సొమ్మును దోచుకున్న విషయం తెలిసిందే! ఇదే తరహాలో చాలా మంది పీఏలు తమ బాసులుగా ఉన్న ఎమ్మెల్యేలను అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

-పీఏల అక్రమాలవిషయం బాసులకు తెలియదా?

మంత్రులు, ఎమ్మెల్యేలను నేరుగా కలవడం కష్టం. ముందుగా వారి పీఏలను సంప్రదించాలి. వారికి అన్ని విషయాలు పూసగుచ్చినట్లుగా చెప్పాలి. వారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తరువాతే లోనికి వెళ్లేందుకు లైన్ క్లియర్ అవుతుంది. మంత్రులు, ఎమ్మెల్యేలు వివిధ పనుల్లో బిజీగా ఉండ టంతో తమ అపాయింట్‌మెంట్‌ల బాధ్యతలను పీఏలకు అప్పగిసు ంటారు. ఇక్కడే పీఏలు తమ తెలివిని ప్రదర్శించి, పరిస్థితులను తమవై పునకు తిప్పుకుంటున్నారు. వివిధ పనుల కోసం వచ్చే విజిటర్స్ వద్ద నుంచి ఎంతో కొంత వసూలు చేసిన తరువాతే చాంబర్ లోనికి అనుమతి ఇస్తున్నారు. ఈ వ్యవహారం మొత్తం మంత్రులు,ఎమ్మెల్యేలకు తెలిసే జరు గుతుందా? లేకపోతే రహస్యంగా కొనసాగుతుందా? అనేది తెలియకు ండాపోతున్నది. కొన్ని సార్లు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నా మరి కొన్ని సార్లు మాత్రం వారిని మందలించి వదిలేస్తున్నట్లు తెలిసింది. పీఏల ప్రవర్తన వల్ల స్థానిక నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యేను, మంత్రులను కలిసేందుకు పీఏలు అడ్డుగా మారారని, అప్పుడు రా ఇప్పుడు రా అని వెనక్కి పంపుతున్నారని ఆవేదన చెందుతున్నారు.

-పీఏలు అడినంతడబ్బులు ఇస్తే రాచ మర్యాదలు

పీఏలు అడినంత ఇచ్చే విజిటర్స్‌కు రాచమర్యాదలు దక్కుతుంటాయి. వెళ్లినవెంటనే నమస్కారాలు, ముందు మంచినీళ్లు, కాసేపు ఆగిన తరు వాత చాయి బిస్కెట్ అందుతాయి. లేటైతే లంచ్ కోసం కూడా ఏర్పాట్లు చేస్తుంటారు. మంత్రులు, ఎమ్మెల్యేల మూవ్‌మెంట్‌ను సైతం ఎప్పటి కప్పుడు చెప్తుంటారు. ఎప్పుడు సెక్రెటేరియట్‌కు వెళ్తారు? ఏ రోజు ఏ టూర్ ఉంది? ఏ టైమ్ కు ఏ విలేజీలో ఉంటారు? ఎప్పుడు ఫ్రీగా ఉంటారు? అనే విషయాలు మినిట్ టు మినిట్ వాట్సాప్‌లో మేసేజ్ చేస్తుంటారు. దీంతో వివిధ పనుల కోసం వచ్చే విజిటర్స్ పీఏలకు ప్రతిసారీ ఎంతో కొంత సమర్పించుకుంటారు. ఒకవేళ ఇవ్వకపోతే మాత్రం చుక్కలు చూపిస్తుంటారు. ఫోన్లు చేసినా, మెసేజ్ చేసినా స్పందన ఉండదు.

-పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ ఆఫీసుల్లో!

నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ ఆఫీసుల్లో పీఏల పెత్తనమే కొనసాగుతున్నదనే విమర్శలు ఉన్నాయి. స్థానిక పోలీస్, రెవెన్యూ అధికారులతో మంత్రులు, ఎమ్మెల్యేల తరుపున రెగ్యూలర్‌గా మాట్లాడు తుండటంతో వారి మధ్య మంచి స్నేహం ఏర్పడటం సహజం. పీఏలు చెప్పిన మేరకు పోలీసు, రెవెన్యూ అధికారులు పనులు చేసిపెట్టడం రొటీన్‌గా మారింది. కొన్ని సార్లు చెప్పిన పని పూర్తిచేయడంలో ఆలస్య మైతే మాత్రం "బాసు సీరియస్ గా ఉన్నడు. త్వరగా పనిచేయండి" అంటూ హెచ్చరిస్తుంటారు. దీంతో ఎందుకొచ్చిన తలనొప్పి అంటూ అధికారులు పనులను పూర్తి చేస్తుంటారు. ఇదే అదనుగా భావించిన పీఏలు తమ సొంత పనులనూ చేయించుకుంటున్నట్టు ప్రచారం ఉంది. తమకు ఉన్న పరిచయాల ద్వారా నియోజకవర్గంలో వైన్ షాపులు, బార్లు, రియల్ ఎస్టేట్‌లో వాటాదారులుగా ఉన్నట్టు టాక్.

-కాంట్రాక్టర్లు, పైరవీకారులు వస్తే పండుగే!

మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసేందుకు కాంట్రాక్టర్లు, పైరవీకారులు వస్తే పీఏలకు పండుగ వాతావరణం వస్తుందని టాక్ ఉంది. ముందుగా అపాయింట్‌మెంట్ ఇప్పించినందుకు కనిష్టంగా రూ.10 వేల వరకు వసూలు చేస్తుంటారని ప్రచారం. సిఫారసు లెటర్ ఇప్పిస్తే కనిష్టంగా రూ.20 వేలు, పని పూర్తయితే రూ.50 వేలకు పైగా వసూలు చేస్తుం టారని తెలుస్తున్నది. నియోజకవర్గంలోని కాంట్రాక్టు పనుల బిల్లులు చెల్లింపు విషయంలో ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేల సిఫారసులకు ప్రయా రిటీ ఇస్తున్నది. దీంతో సిఫారసు లెటర్ల కోసం కాంట్రాక్టర్లు ఎమ్మెల్యేలు, మంత్రుల వద్దకు వస్తుంటారు. కాంట్రాక్టర్ల టోకెన్లను సిఫారసు లెటర్‌లో చేర్చడం, వాటిని రెగ్యూలర్ గా ఫాలో అప్ చేసే బాధ్యతలను పీఏలు చూస్తుంటారు. దీంతో పీఏలకు అడిగినంత సొమ్మును కాంట్రాక్టర్లు ఇవ్వడం రొటీన్‌గా మారింది.

-కొన్ని చోట్ల గన్ మెన్లు?

కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల వద్ద పీఏల కన్నా అక్కడ పనిచేసే పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లు వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. వీఐపీ సెక్యూరిటీపై ఫోకస్ పెట్టాల్సిన స్టాఫ్ ఆ విషయాన్ని పక్కన పెట్టి, అక్కడికి వచ్చే విజిటర్స్ వద్ద డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం ఉంది. నిత్యం మంత్రులు, ఎమ్మెల్యేల వెంటే ఉండే గన్‌మెన్లకు ఫోన్ చేసి వీఐపీ మూవ్‌మెంట్ తెలుసుకునేందుకు కాంట్రాక్టర్లు, చిన్న లీడర్లు, పైరవీకారులు ప్రయత్నిస్తుంటారు. అందుకు వారికి అడపా దడపా డబ్బులు ఇవ్వడం రొటీన్‌గా మారిందనే టాక్ ఉంది. ఈ విషయాన్ని గ్రహించిన పైస్థాయి అధికారులు పదే పదే హెచ్చరిస్తున్నా వారిలో మార్పు రావడం లేదనే చర్చ జరుగుతున్నది.

-పీఏలు రేట్లు ఇలా ఫిక్స్ చేశారనే ఆరోపణలు!

-మెజార్టీ మంది ఎమ్మెల్యేల పీఏలు టీటీడీ దర్శనాల కోసం ఇచ్చే సిఫారసు లెటర్ల కోసం రూ.5 వేలు వసూలు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

-సీఎంఆర్ఎఫ్ అప్లికేషన్ అప్‌లోడ్ చేసేందుకు రూ. 3 వేలు తప్పనిసరి. ఎక్కువ అమౌంట్ ఇప్పించేందుకు 10 శాతం డిమాండ్

-ఓవర్సీస్ స్కాలర్ షిప్ శాంక్షన్ కోసం రూ.లక్ష డిమాండ్!

-లిగురుకులాల సీటు కోసం రూ.పది వేలు వసూలు

-లిపబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిఫారసు లెటర్ కోసం కనిష్టంగా రూ.2లక్షలు

-కాలేజీల్లో ఫీజుతగ్గించాలని ఇచ్చే సిఫారసు లెటర్ రూ.5 వేలు

-సీఐ, తహసీల్దార్ పోస్టింగ్ సిఫారసు లెటరు కోసం పీఏకు రూ.లక్ష (ఎమ్మెల్యేలకు అదనం)

-ఎక్సయిజ్ సీఐ పోస్టింగ్ సిఫారసు లెటర్ కోసం 2.లక్షలు (ఎమ్మెల్యేలకు సపరేటు)

-సీఐకి ఫోన్ చేసి కేసు లేకుండా చెప్పేందుకు రూ.10 వేలు, డీఎస్పీ, ఎస్పీ అధికారులకు ఫోన్ చేసేందుకు మరింత ఎక్కువ

వసూలు చేస్తున్నట్లు సమాచారం.

షాబాద్‌లో వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

-భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు.. కాషాయమయమైన పురవీధులు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో దుర్గామాత శోభాయాత్ర భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. అమ్మవారి అలంకరించిన ప్రతిమను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై ఊరేగిస్తూ భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ వీధులు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు కాషాయ టోపీలు, అమ్మవారి నామాలతో కూడిన కండువాలు ధరించి భక్తిని చాటుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమం భక్తుల ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. అమ్మవారి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. దుర్గామాత నామస్మరణతో షాబాద్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

కన్నుల పండువగా దుర్గామాత నిమజ్జన శోభాయ్



ముధోల్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)

దేవి శరన్న నవరాత్రిఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన ముధోల్ తో పాటు విట్టోలి,అష్ట, బోరిగాం, చించాల, ముద్గల్ తదితర గ్రామాల్లో ఆయా సంఘాల ఆధ్వ ర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి నిమజ్జన శోభ యాత్ర బుధవారం కన్నుల పండు వగ కొనసాగింది. దేవి ఉద్వాసన పూజ అనంతరం దుర్గా దేవికి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ల లో ప్రతిష్టించారు. దీంతో డిజె సౌండ్ మధ్య యువకులు, చి న్నారులు నృత్యాలను చేశారు. చెరు వులల్లో దుర్గాదేవి నిమజ్జనం చే శారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా సీఐ రవీందర్ నాయక్, ఆధ్వర్యం లో ఎస్సై బిట్ల పెర్సిస్ గట్టి బందోబ స్తును చేపట్టారు.

హుజూర్‌నగర్‌లో హత్యాయత్నం కేసు.. నలుగురికి రిమాండ్

-వేపలసింగారంలో ఇద్దరిపై కత్తితో దాడి.. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



సూర్యాపేట ॥ అక్టోబర్ 21 ॥ తెలంగాణ పత్రిక ॥ జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ ॥

హుజూర్‌నగర్: హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో ఈ నెల 19న ఇద్దరిపై కత్తితో దాడి చేసి గాయపరిచిన ఘటనకు సంబంధించి పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. సూరోజు మధుసూదనాచారి, సూరోజు భార్గవాచారిపై జరిగిన కత్తి దాడి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఎస్ఐ చలికంటి నరేష్ గురువారం నలుగురు నిందితులను అరెస్టు చేశారు. అనంతరం వారిని న్యాయసాధనంలో హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

ఓదెలలో ఘనంగా దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

-భక్తిశ్రద్ధలతో అమ్మవారికి వీడ్కోలు.. ఆటపాటలతో మార్మోగిన వీధులు



తెలంగాణ పత్రిక అక్టోబర్ 21

ఓదెల మండల కేంద్రంలో దుర్గామాత నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని శోభాయమానంగా అలంకరించి, భక్తుల జయజయధ్వానాల మధ్య నిమజ్జనానికి ఊరేగింపుగా బయలుదేరారు. డప్పుచప్పుళ్లు, భక్తి గీతాలు, ఆటపాటలతో సాగిన ఈ శోభాయాత్ర గ్రామ వీధుల్లో ఉత్సాహభరిత వాతావరణాన్ని నింపింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుంటూ, మొక్కులు చెల్లించుకుంటూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. మహిళలు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారికి వీడ్కోలు పలుకుతూ భక్తులు చేసిన జయజయధ్వానాలతో ఓదెల మండల కేంద్రం మార్మోగింది. దుర్గామాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. భక్తి, సంప్రదాయం, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచిన దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపింది.